శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

వార్త



# దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందించిన ప్రశాంతమ్మ



**కోవూరు, జూన్ 27 ప్రభాతవార్త :** వీపీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తున్నామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంతో ఉన్నత ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారని వివరించారు. శుక్రవారం కోవూరు, నెల్లూరు రూరల్ నియోజకవర్గాలకు చెందిన ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేశారు. నెల్లూరులోని వీపీఆర్ నివాసంలో కోవూరు హరిజనవాడకు చెందిన హరిప్రసాద్‌కు, రూరల్ నియోజకవర్గం కోడూరుపాడుకు చెందిన హరికృష్ణ అనే దివ్యాంగులకు ఎలక్ట్రిక్ ట్రై సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ట్రై సైకిళ్లు అందుకున్న దివ్యాంగులతో ప్రశాంతమ్మ కొద్దిసేపు మాట్లాడారు. ట్రై సైకిల్ ఉపయోగించే విధానంపై వారికి వివరించారు. నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఎంతో ఉన్నత ఆశయంతో ట్రై సైకిళ్ల అందజేత కార్యక్రమం చేపట్టారని చెప్పారు. ట్రై సైకిళ్లను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో కోడూరు కమలాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాత సుఖీభవ పథకానికి ప్రత్యేక డ్రైవ్



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 27, ప్రభాతవార్త** అన్నదాత సుఖీభవ పథకానికి అవసరమయ్యే జాయింట్ ఎల్.పి.ఎం (జాయింట్ ల్యాండ్ పార్సిల్ మ్యాప్) పూర్తి చేయుటకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ కె. కార్తీక్ రెవిన్యూ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో కావలి, కందుకూరు రెవిన్యూ డివిజన్ పరిధిల్లోని తహసిల్దార్లతో రీ సర్వే, డిజిటలైజేషన్, హౌసింగ్, సి సి ఆర్ డి కార్డులు, సిటిజన్ సర్వీసెస్ తదితర రెవిన్యూ సంబంధిత విషయాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో రెండవ విడత ఎంపికైన గ్రామాల్లో రీసర్వే సక్రమంగా పూర్తి చేయాలని, ఇప్పటికే రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తలెత్తిన సమస్యలను పరిగణలోకి తీసుకుని మరింత జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు. రీ సర్వే లో 22 ఏ, పి జీ ఆర్ ఎస్ లో ఉన్నటువంటి పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలన్నారు. అదేవిధంగా రెవిన్యూ రికార్డులన్నింటినీ డిజిటలైజేషన్ చేసే ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలన్నారు. రెవెన్యూ సంబంధిత చట్టపరమైన విషయాల నిర్వహణను క్రమబద్ధీకరించడానికి, వాటిని పారదర్శకంగా చేయడానికి రూపొందించబడిన వెబ్ ఆధారిత వ్యవస్థ ఓ ఆర్ సి యం ఎస్‌ను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అలాగే అర్హత గల కౌలు రైతులకు సి సి ఆర్ కార్డులు అందజేయాలన్నారు. సి సి ఆర్ కార్డులు మంజూరులో ఆలస్యమయితే వివిధ ప్రయోజనాలను, ముఖ్యంగా పంట రుణాలను పొందే అవకాశం కోల్పోతారన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అందించే వివిధ రకాల పౌర సేవలు పూర్తి పారదర్శకంగా జరుగుతున్నాయని, పౌర సేవలకు సంబంధించి ఆయా లబ్ధిదారులకు నేరుగా ఐవిఆర్ఎస్ కాల్స్ ద్వారా ప్రజాభిప్రాయం ఎప్పటికప్పుడు సేకరిస్తున్నారన్నారు. పదే పదే ఒకే ప్రాంతం ప్రజల నుండి అసంతృప్తి వ్యక్తం అవుతుంటే, ఆయా పౌర సేవలు అందించే భాధ్యులపై చర్యలు ఉంటాయన్నారు. ఈ సమావేశంలో కందుకూరు సబ్ కలెక్టర్ టి. శ్రీ పూజ, డిఆర్వో ఉదయభాస్కరరావు, కావలి ఆర్డిఓ వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీలు, పోస్టర్ల ముద్రణకు కార్పొరేషన్ అనుమతి తప్పనిసరి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 27 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో ఫ్లెక్సీలు ప్రింట్ చేసేందుకు వాల్ పోస్టర్లను ముద్రించేందుకు నగరపాలక సంస్థ అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. ఫ్లెక్స్ ప్రింటింగ్, వాల్ పోస్టర్ ప్రింటింగ్ అసోసియేషన్ నాయకులతో సమావేశాన్ని కార్యాలయంలో శుక్రవారం నిర్వహించి కమిషనర్ మాట్లాడారు. నగరవ్యాప్తంగా ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడానికి వాల్ పోస్టర్లను గోడలపై అంటించడానికి తప్పనిసరిగా నగరపాలక సంస్థ అనుమతులు తీసుకోవాలని తెలియజేశారు. కార్పొరేషన్ అనుమతులు లేకుండా ఫ్లెక్స్ ప్రింటింగ్, వాల్ పోస్టర్ ప్రింటింగ్ చేయరాదని, ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో సిటీ ప్లానర్ హిమబిందు, అసిస్టెంట్ సిటీ ప్లానర్ వేణు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు సచివాలయ ప్లానింగ్ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా అచ్చమాంబ కళ్యాణోత్సవం



**మర్రిపాడు, జూన్ 27, ప్రభాతవార్త :** మర్రిపాడు మండలంలోని మాలిచేలల్లో వెలసియున్న శ్రీశ్రీశ్రీ అచ్చమాంబ పేరంటాలు బ్రహ్మోత్సవాలను 22వ తేదీనుండి నిలుపు మొదలుకొని భీమవరం, పొంగూరు, అమానిచిరువెళ్ళ, కేతిగుంట గ్రామాల్లో గ్రామోత్సవాలను నిర్వహించారు. శుక్రవారం అచ్చమాంబ ఆలయంలో అచ్చమాంబ-వెంగమనాయుడు ల కళ్యాణోత్సవాన్ని లక్ష్మీ ప్రొవిజన్ యజమాని గాదిశెట్టి వెంకటకృష్ణ-లక్ష్మీకుమారిలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈకళ్యాణాన్ని తిలకించేందుకు చుట్టుప్రక్కల గ్రామాల వారు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శనివారం అమ్మవారికి ఊరేగింపు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని, ఆదివారం పొంగళ్ళు, ఎద్దుల చేత పందెపు బండను లాగడం ఉంటాయని, గెలిచిన వారికి మొదటి బహుమతిరి మాజీ సర్పంచ్ 30,016రూపాయలు, రెండ బహుమతి ని పొంగూరు గ్రామ సర్పంచ్, అన్నపురెడ్డి రామిరెడ్డి భార్య రమణమ్మ 25,016 రూపాయలను , 3వ బహుమతి ని చుంచులూరుకు చెందిన తంగేడుపల్లి శ్రీనివాసులు గంగపాళెం, వెంకటేశ్వర లైటింగ్ డెకరేషన్ వారు 20,016 రూపాయలు అందజేస్తారని అచ్చమాంబ బ్రహ్మోత్సవాల కమిటీ పెద్దలు తెలిపారు. బ్రహ్మోత్సవాల చివరి రోజు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని అచ్చమాంబ బ్రహ్మోత్సవాలను తలికించి అమ్మవారి కృపా కటాక్షాలను పొందాలని ఉత్సవకమిటీ తెలిపింది.

## నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేత

**నెల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త -వైద్యం** 33/11 కేవీ తెలుగుగంగ సబ్ స్టేషన్ పరిధిలో రోడ్డు వెడల్పు పనుల కారణంగా గాంధీనగర్, డైకస్ రోడ్డు, సుభాష్ చంద్రబోస్ నగర్, శాంతినగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8గంటల నుండి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. 33/11 కేవీ ఏకే నగర్ సబ్ స్టేషన్‌పరిధిలో 11 కేవీ చంద్ర మౌళి నగర్ ఫీడర్ నందు రోడ్డు ట్రాన్స్‌ఫార్మర్స్ మరమ్మత్తుల పనుల కారణంగా చంద్రమౌళి నగర్, గాయత్రి నగర్, రిత్విక్ ఎంక్లేవ్, సావిత్రి నగర్ పరిసర ప్రాంతాల్లో ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు ఎం.శ్రీధర్ తెలియజేశారు.

# ఆటో డ్రైవర్ల కు కౌన్సిలింగ్



**బిట్రగుంట జూన్ 27 ప్రభాతవార్త :** బోగోలు మండలం లోని ఆటో డ్రైవర్ల కు బిట్రగుంట ఎస్ ఐ ఎన్. ప్రభాకర్ రోడ్డు సేఫ్టీ పై అవగాహన కలిగిస్తూ పలు సూచనలు చేశారు. డ్రైవరు లైసెన్సులు తప్పుగా కలిగి ఉండకూడదని చెప్పారు. ఓవర్ స్పీడ్ తోలువద్దని చెప్పారు. ఆటోలో సరైన రికార్డులు కలిగి ఉండాలని చెప్పారు. చట్టం ఉలగించిన వారిపై చట్టపకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# మంత్రి నారాయణ చొరువతో పార్కులు, పాఠశాలలకు మహర్ధశ



**నెల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం** సిటీ నియోజకవర్గంలో పార్కుల పండుగ కొనసాగుతోంది. 11వ డివిజన్‌లో 50 లక్షలతో ఆధునీకరించిన చేరుకుతోట పార్కును రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ ప్రారంభించారు. ప్రారంభోత్సవానికి వచ్చిన మంత్రి నారాయణకు మహిళలు మంగళహారతులతో ఘన స్వాగతం పలికి పూల వర్షం కురిపించారు. అన్ని హంగులతో పార్కును సిద్ధం చేసిన మంత్రికి చిన్నారులు కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలకు చాకెట్లఉ్ల పంచి, ఆటలాడించిన మంత్రి కాసేపు సరదాగా గడిపారు. అనంతరం మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. పిల్లల్లో మానసిక ఉల్లాసాన్ని శరీర ధారుడ్యాన్ని పెంపొందించేందుకు పార్కులు దోహదపడతాయన్నారు. సిటీలో 50 పార్కులు ఆధునీకరిస్తున్నామని, 30 పార్కులు పూర్తి చేసి ప్రారంభించామని చెప్పారు. 2014-19 మధ్యలో రెండు రూపాయలకే 20 లీటర్ల మినరల్ వాటర్ ఇచ్చేందుకు ఎన్టీఆర్ సుజల సురక్షను టీడీపీ ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. సంగం బ్యారేజ్ నుంచి నీటిని తరలించేందుకు 550 కోట్లతో చేపట్టిన మంచి నీటి పథకాన్ని, 550 కోట్లతో ప్రారంభించిన 80 శాతం పనులు పూర్తయిన అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వైఎస్సార్‌సీపీ అటకెక్కించిందని ఆరోపించారు. పాలన చేతకాక కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేశారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం రాగానే తిరిగి అన్ని పథకాలు ప్రారంభించామని తెలిపారు. సిటీలో 30 వేల కుటుంబాలకు ఆరు లక్షల లీటర్ల మినరల్ వాటర్ అందివ్వటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్నారు. అమృత్ పథకం కింద ఇంటికి మంచినీటి కుళాయి కనెక్షన్ ఇస్తామని, నెల్లూరుని దోమల రహిత నగరంగా చేస్తానని చెప్పారు. అంతర్జాతీయ ప్రమాణాలతో వీఆర్సీని ఆధునీకరించామన్నారు. సిటీలోని 54 ప్రభుత్వ స్కూల్స్‌ని వీఆర్సీ తరహాలో సిద్ధం చేయటమే తన



లక్ష్యమన్నారు. పేద పిల్లలకి డిజిటల్ విద్యను అందించాలన్నదే యువనేత నారా లోకేష్‌బాబు సంకల్పమన్నారు. సీఎం చంద్రబాబునాయుడి పాలనాదక్షతతో రాష్ట్రంలో ఈ ఆర్థిక వ్యవస్థ గాడిలో పడుతోందన్నారు. ప్రజలు కాస్త ఓపిక పడితే హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్ గోతాం అరుణ, డివిజన్ ప్రెసిడెంట్ నాగేంద్ర, టీడీపీ నేతలు తిరుమల నాయుడు, బాలాజీ, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

# సోమిరెడ్డి ఫౌండేషన్ జాబ్ మేళాకు విశేష స్పందన

**- 438 మందికి ఉద్యోగ నియామక పత్రాలు అందజేసిన సోమిరెడ్డి**

**- విజనరీ లీడర్ చంద్రబాబునాయుడు తోనే అభివృద్ధి సాధ్యం**

**- సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి**





**వెంకటాచలం, జూన్ 27, ప్రభావతవార్త :** విజన్ ఉన్న లీడర్ చంద్రబాబు నాయుడు తోనే యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు సాధ్యం అవుతాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కుమారుడు రాజగోపాల్ రెడ్డి, కోడలు శృతి రెడ్డితో కలిసి శుక్రవారం జాబ్ మేళాను ప్రారంభించారు. వెంకటాచలం మండలం కాకుటూరులోని విక్రమ సింహపురి యూనివర్సిటీలో నిర్వహించిన జాబ్ మేళాలో 1403 మంది హాజరు కాగా మొదట విడతగా 438 ఉద్యోగాలకు నియామకం నిర్వహించారు. ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ, యూనివర్సిటీ సహకారంతో సోమిరెడ్డి ఫౌండేషన్ చేపట్టిన జాబ్ మేళా విజయవంతం కావడం ఆనందంగా ఉంది యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు 34 కంపెనీలు ముందుకు రావడం అభినందనీయం జాబ్ మేళాకు 1403 మంది హాజరుకావడం ఆనందదాయకం యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రముఖ కంపెనీలు రావడం శుభపరిణామం ఈ రోజు 438 మందికి ఉద్యోగాలు ఖరారయ్యాయి..మరో 106 మంది షార్ట్ లిస్ట్ లో ఉన్నారు. ప్రస్తుతం అవకాశం రాని వారికి కూడా వివిధ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సోమిరెడ్డి ఫౌండేషన్ కృషి చేస్తుంది ఉద్యోగంలో చేరితే యువత జీవితం మారిపోయినట్టే ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు, జాబ్ మేళాలతో రాష్ట్రానికి మళ్లీ పూర్వవైభవం వచ్చింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పరిశ్రమలు, పెట్టుబడులు, ఐటీ కంపెనీలు రాష్ట్రానికి వస్తున్నాయి ఏడాది పాలనలో రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు పలు కంపెనీలతో ఎంఓయూలు జరిగాయి సిలికాన్ వ్యాలీ మోడల్ లో రూ.6 వేల కోట్లతో క్వాంటమ్ వ్యాలీని అమరావతిలో ఏర్పాటు చేయబోతున్నారు విజనరీ లీడరైన చంద్రబాబు నాయుడికే ఇలాంటి ఆలోచనలు వస్తాయి హైటెక్ సిటీ నిర్మాణంతో ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా చేసిన ఉమ్మడి ఏపీ సీఎంగా ఆయన చరిత్రలో నిలిచిపోయారు ఈ రోజు ప్రపంచంలోని ఏ మూలకు వెళ్లినా తెలుగు యువతే కనిపిస్తోంది రాష్ట్ర వ్యాప్తంగా మళ్లీ స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు ప్రారంభమయ్యే పరిస్థితి రావడం సంతోషదాయకం ముత్తుకూరు మండలం కృష్ణపట్నంలోని రిలయన్స్ భూముల్లో సోలార్ ప్యానెల్ తయారీ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామంటున్నారు..త్వరగా ఏర్పాటైతే చాలా మందికి ఉద్యోగాలు లభిస్తాయి మనుబోలు మండలంలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు కోసం 60 ఎకరాలకు పైగా భూములను గుర్తించాం.. త్వరలోనే శంకుస్థాపన జరగబోతోంది. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గంలోనే టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్ల శుభ్రత ఇక యంత్రాలతోనే : మంత్రి నారాయణ





**నెల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం** రోడ్ల శుభ్రత ఇక యంత్రాలతోనే చేపట్టాలని నిర్ణయించినట్లు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. అందులో భాగంగానే స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా నెల్లూరు సిటీకి 28 స్వీపింగ్ మిషన్ వాహనాలు తెప్పించామన్నారు. 7వ డివిజన్ స్టోన్ హౌస్ పేటలో స్వీపింగ్ మిషన్ వాహనాన్ని మంత్రి నారాయణ ప్రారంభించారు. డెమో వాహనాన్ని నడిపి ట్రయిల్ రన్ వేశారు. కోటి పది లక్షల విలువ కలిగిన స్వీపింగ్ మిషన్ వాహనాన్ని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ భాగస్వామ్యంతో కార్పొరేషన్ కొనుగోలు చేసింది. దాంతో కార్పొరేషన్‌లో స్వీపింగ్ మిషన్ వాహనాల సంఖ్య 28కి చేరింది. మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ ప్రధాన వీధుల్లో మాన్యువల్ స్వీపింగ్‌కి ఇక స్వస్తి పలకనున్నట్లు తెలిపారు. రోడ్ల శుభ్రతను మెరుగుపరిచేందుకు మిషన్ స్వీపింగ్‌పై దృష్టి పెట్టామన్నారు. క్లీనింగ్ మిషన్ల ద్వారా 49 రోజుల్లో నెల్లూరులో దుమ్ము లేకుండా చేస్తామన్నారు. అవసరాన్ని బట్టి విడతల వారీగా స్వీపింగ్ మిషన్ వాహనాల సంఖ్యను పెంచుతామని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీల్లో స్వీపింగ్ మిషన్స్ అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అనంతరం ఆయన పక్కనే ఉన్న బీవీఎస్ మున్సిపల్ హైస్కూల్‌ను పరిశీలించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదనపు గదులు నిర్మించి పరిష్కారం చూపుతానని హామీ ఇచ్చారు. యువనేత, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తెస్తున్నామన్నారు. తొలుతగా మూతపడ్డ వీఆర్సీని అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేశామని, పేద పిల్లలకు డిజిటల్ విద్యను అందుబాటులోకి తెస్తున్నామని చెప్పారు. 125 మున్సిపాలిటీల్లో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారుస్తామన్నారు. వీఆర్సీలో మిగిలిపోయిన ఫర్నిచర్‌ని బీవీఎస్ ప్రభుత్వ స్కూల్‌కి అప్పచెప్పమని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ పోలుబోయిన రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బ్రహ్మంగుప్తా, టీడీపీ నగర అధ్యక్షులు మామిడాల మధు, కార్పొరేటర్ కిన్నెర మాల్యాద్రి, కార్పొరేషన్ అధికారులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్‌ను కలిసిన ఎమ్మెల్యే



**కందుకూరు, జూన్ 27 ప్రభాతవార్త** మంత్రి నారా లోకేష్‌ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వర రావు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఈ ఏడాదిలో నియోజకవర్గం లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కందుకూరు నియోజకవర్గంలో జరిగే అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. కందుకూరు నియోజకవర్గానికి సంబంధించి పలు అభివృద్ధి పనులపై చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించి కందుకూరు నియోజకవర్గ అభివృద్ధికి తన సంపూర్ణ సహకారం అందిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు.

# కోర్టు కేసులు వేగవంతంగా పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోండి

## కమిషనర్ వై.ఓ. నందన్



**నెల్లూరు కార్పొరేషన్, జూన్ 27 ప్రభాతవార్త :** నెల్లూరు నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక విభాగానికి చెందిన కోర్టు కేసుల వాయిదాల సమయంలో క్రమం తప్పకుండా కౌంటర్లు దాఖలు చేస్తూ, పెండింగ్ లో ఉన్న కేసుల సంఖ్యను తగ్గించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశించారు. వారాంతపు సమీక్షలో భాగంగా టౌన్ ప్లానింగ్ సిబ్బందితో నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అనుమతులకు విరుద్ధంగా నగరంలో నిర్మించిన అన్ని భవనాలకు చార్జిషీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. చార్జిషీట్లలో అన్ని వివరాలను సమగ్రంగా పొందుపరిచి, దాఖలా అనంతరం తీసుకోవాల్సిన చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. ఛార్జ్ షీట్ ఆధారంగా కోర్టు మంజూరు చేసిన సమన్లను అక్రమ నిర్మాణాల భవన యజమానులకు స్వయంగా అందజేయాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయం పరిధిలోని అనధికార లేఔట్లను నిర్మాణ స్థాయిలోనే గుర్తించి, అనుమతులు లేని వాటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్లానింగ్ కార్యదర్శులు డి.పి.ఎమ్.ఎస్ లాగిన్లలో ఉన్న తమ అప్లికేషన్లను 24 గంటల్లో స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, అదేవిధంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా అందుకున్న సమస్యలకు కూడా నిర్దేశించిన సమయంలోపు పరిష్కారాలు అందించాలని కమిషనర్ ఆదేశించారు. సచివాలయ పరిధిలో నూతన భవన నిర్మాణాలు జరిగేందుకు ప్లానింగ్ కార్యదర్శులు పూర్తిస్థాయిలో సహకరించాలని, క్షేత్రస్థాయిలో ప్రతిరోజు పర్యటించి నిర్మాణాల పురోగతిని పరిశీలించాలని సూచించారు. నగరవ్యాప్తంగా పోస్టర్లు, ఫ్లెక్సీలు లేకుండా పర్యవేక్షించాలని, అనుమతులు లేని ప్రచార సామాగ్రిని వెంటనే తొలగించాలని కమిషనర్ ఆదేశించారు. షాపులు దుకాణాలకు సంబంధించిన అడ్వర్టైజ్మెంట్ బోర్డులకు పన్నులు విధించాలని కమిషనర్ ఆదేశించారు.



## మాజీ మంత్రి కాకాణికి 14 రోజులు రిమాండ్

**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త :** మాజీ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డికి 14 రోజులు రిమాండ్ విధిస్తూ నాల్గవ అదనపు మెజిస్ట్రేట్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటాచల మండలం కనుపూరు చెరువులో అక్రమంగా మట్టి తరలింపు కేసులో కాకాణికి రిమాండ్ విధించారు. మొత్తం ఐదు కేసులో నెల్లూరు కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా కాకాణి ఉన్నారు.

## స్మార్ట్‌మీటర్లు బిగింపును ప్రజలు వ్యతిరేకించాలి



**కావలిరూరల్, జూన్ 27 ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం సంవత్సరకాలంలో కరెంటు చార్జీలు నాలుగు సార్లు పెంచిందని ట్రూఆఫ్ ఆఫ్ చార్జీల పేరుతో ప్రజలపై కరెంటు చార్జీలు పెంచి ప్రజలపై భారాలు మోపిందని అది చాలక స్మార్ట్‌మీటర్లు ఇళ్లకు బిగించే విధానాన్ని తీసుకువచ్చిందని దీనిని ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య తెలియచేశారు. రాష్ట్రప్రభు త్వం ఇళ్లకు స్మార్ట్‌మీటర్లు బిగించే విధానాన్ని ప్రజలు వ్యతిరేకించాలని శుక్రవారం సిపిఎం పార్టీ నాయకులు కావలి 18వ వార్డులో ఇంటింటికి తిరిగి స్మార్ట్‌మీటర్ల వలన వచ్చే ఇబ్బందులను ప్రజలకు తెలియచేస్తూ ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు. స్మార్ట్‌మీటర్లు బిగించే విధానం ద్వారా ప్రజల నుండి అధికంగా కరెంటు చార్జీలు గుంజేందుకు ప్రభుత్వం పూనుకుందని తెలియచేశారు. ఇప్పటికే ట్రూఆఫ్ చార్జీల పేరుతో సుమారు 16వేల కోట్లరూపాయలు ప్రజలపై భారాలు మోపిందని తెలియచేశారు. గతంలో స్మార్ట్‌మీటర్ల విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన తెలుగుదేశంపార్టీ కరెంటుచార్జీలు పెంచబోమని అని తెలియచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీని తుంగలోతొక్కి ప్రజలపై కరెంటు భారాన్ని మోపిందన్నారు. ఆదాని లాంటి బడా కార్పోరేట్ సంస్థలకు లాభాలు చేకూర్చేపనిలో ఉందని ఇది చాలా అన్యాయమని తెలియచేశారు. కూటమి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచబోమని ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. స్మార్ట్‌మీటర్లు బిగింపును మానుకోవాలని, ట్రూఆఫ్ చార్జీల పేరుతో పెంచిన కరెంటు చార్జీలను తగ్గించాలని, కరెంటు చార్జీలపై సిపిఎం పార్టీ చేసే పోరాటంలో ప్రజలు కలిసిరావాలని కోరారు. పోరాటాల ద్వారానే ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటి సభ్యులు వై.కృష్ణమోహన్, జి.మధుసూధన్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపాలెం పంచాయతీ తనిఖీలు



**కొడవలూరు, జూన్ 27, ప్రభాతవార్త:** మండలంలోని రామన్నపాలెం గ్రామపంచాయతీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి చెత్త సేకరిస్తున్నారా లేదా అనే విషయాన్ని ప్రజల నుంచి స్థానిక ఎంపీడీవో సుబ్బారావు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా పరిశుభ్రత పాటించాలని మురికి కాలువలు శుభ్రపరచడం వీధులు శుభ్రపరచడం వీధి కొళాయిలు మరమ్మతులు చేయడం చేయాలని సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం నాణ్యత గురించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, పంచాయతీ సిబ్బంది, స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రజలు పాల్గొన్నారు.

## టైలరింగ్ ద్వారా ఉపాధి పొందవచ్చు



**కోవూరు, జూన్27 ప్రభాతవార్త :** గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని అభివృద్ధిలోకి రావాలని ఎంపీడీవో శ్రీహరి రెడ్డి సూచించారు. కోవూరు మండలం లేగు ంటపాడు గ్రామంలోని సచివాలయంలో జరుగుతున్న శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత మహిళలు క్రమం తప్పకుండా ఈ కుట్టు శిక్షణకు వచ్చి దిగ్విజయంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కుట్టుమిషన్ కూడా అందజేయడం జరుగుతుందన్నారు. జూలై 10వ తేది ఈ శిక్షణా కార్యక్రమం పూర్తవుతుందని, రెండవ బ్యాచ్ కూడా శిక్షణకు సిద్ధం కావాలన్నారు.

## ఏపిటిఎఫ్ సభ్యత్వ నమోదు



**కలువాయి జూన్ 27 ప్రభాతవార్త :** మండలంలోని కుల్లూరు, దాచూరు, చీపినాపి, కలువాయి, పెన్నబద్వేల్, కాంప్లెక్స్ పరిధిలోని అన్ని పాఠశాలలో ఏపిటిఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఉపాధ్యాయుల నమోదు కార్యక్రమం నిర్వహించారు.మండల ప్రధా న కార్యదర్శి జి.వి మురళీ కృష్ణా మాట్లాడుతు ఉపాధ్యాయుల సమస్యల పట్ల,సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న ఉపాధ్యాయ సంస్థ ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫెడరేషన్ 1938 అని తెలిపారు. వంద మందికి పైగా ఉపాధ్యా యులు,సభ్యత్వం తీసుకున్నారని వివరించారు.ఈకార్యక్రమంలో ఎపిటిఎఫ్ అధ్యక్షులు నాపా నాగరాజు, జివి మురళీకృష్ణా తదితరులు పాల్గొన్నారు.

## 11 ఏళ్ళ నరేంద్రమోడీ పాలన స్వర్ణయుగం



**బుచ్చి జూన్ 27 ప్రభావార్త :** బుచ్చిరెడ్డిపాళెం రూరల్ అధ్యక్షులు సిద్దన మనుహర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మునులపూడి పంచాయతీ రెడ్డిపాళెంలోని 1 వ పోలింగ్ బూత్ అధ్యక్షులు పైడాల. వెంకటేశ్వరరెడ్డి,బట్టేపాడు దిన్నెలో 2 వ పోలింగ్ బూత్ అధ్యక్షులు కాకు మధుసూదన్,స్దానిక బిజెపి నాయకులు మరియు గ్రామస్తులతో వికసిత్ భారత్ 2047 ప్రతిజ్ఞ చేయించి అనంతరం రెడ్డిపాళెం,బట్టేపాడు దిన్నె ప్రాంతాలలో ఇంటింటికి తిరిగి భారత ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలనను గూర్చి ప్రజలకు వివరంగా తెలియజేయడం జరిగింది. అనంతరం భారతీయ జనతా పార్టీ యువ మోర్చ నాయకుడు గెండి పెంచలయ్య ఇంటి వద్ద స్దానిక నాయకులతో సమావేశమై క్షేత్రస్దాయిలో పార్టీ బలోపే తానికి ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేయాలని కోరడం జరిగింది. ఈకార్యక్రమంలో బిజెపి నాయకులు గంజం పెంచల ప్రసాద్, మైనార్టీనాయకులు షేక్ ఖాదర్‌బాషా, షేక్‌ఖాసీం,మహిమలూరు సతీష్, పెజ్జాయి క్రిష్ణారెడ్డి, వన్నెపంట రాఘవేంద్రరెడ్డి, పైడాల శ్రీనివాసులురెడ్డి, పైడాల వెంకటేశ్వరరెడ్డి, బిజ్జం శ్రీనివాసరెడ్డి, రాగి ప్రసాద్, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## దివ్యాంగులలో ఆత్మవిశ్వాసం కలిగించాలి: సబ్ కలెక్టర్ శ్రీపూజ



**కందుకూరు, జూన్ 27, ప్రభాతవార్త :** దివ్యాంగులలో ఆత్మ విశ్వాసం కలిగించాలని కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ అన్నారు. కందుకూరు పట్టణంలోని పొట్టి శ్రీరాములు బొమ్మ వద్ద సక్షమ్ సేవా సంస్థ ఆధ్వర్యంలో సక్షం వ్యవస్థాపక దినోత్సవం, హెలెన్ కెల్లర్ జయంతి సందర్భంగా దివ్యాంగులకు ట్రై సైకిళ్లను, వినికిడి మిషన్‌లు కందుకూరు సబ్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు ప్రభుత్వాలు అనేక కార్యక్రమాల ద్వారా వారికి తోడుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులపై మనం చూపించాల్సింది జాలి కాదని వారిలో ఆత్మవిశ్వాసం పెంచి వారిలో ఉన్న భయాన్ని, అధైర్యాన్ని తొలగించి వారిలో ధైర్యాన్ని పెంచేలా ప్రతి ఒక్కరూ వారితో మలచుకోవాలని ఆమె అన్నారు. ఇంతటి మంచి కార్యక్రమంలో తనను భాగస్వాములను చేసినందుకు సక్షమ్ సేవా సంస్థ వారికి ధన్యవాదాలు తెలిపారు. అంతక ముందు సబ్ కలెక్టర్ శ్రీ పూజ అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కందుకూరు పట్టణ ఎస్సై పి.శివనాగరాజు మాట్లాడుతూ ప్రతి ఒక్కరికిసేవా కార్యక్రమం చేయాలని ఉంటుందని కానీ సేవా కార్యక్రమం అందరూ చేయలేరని అయితే కొంత మంది దృఢ సంకల్పంతో సేవా కార్యక్రమాలను చేస్తూ ముందుకు సాగుతున్నారని, వారిని ప్రతి ఒక్కరు అభినందించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అన్నారు. సక్షమ్ రాష్ట్ర సభ్యులు చన్నా రామాంజనేయులు మాట్లాడుతూ సక్షం సేవా సంస్థ వారు చేస్తున్న అనేక సేవా కార్యక్రమాల గురించి తెలిపారు. అనంతరం పలు సంస్థల ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్న వారిని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు, ఆర్యవైశ్య నాయకులు మురారిశెట్టి సుధీర్ కుమార్, కోటా కిషోర్ బాబు, పబ్బిశెట్టి వరదరాజు, కంకణాల వెంకటేశ్వర్లు, శ్రీరామ సాయిబాబా, వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, ఒరుగంటి శివశంకర్, మానవతా చైర్మన్ శశిధర్‌రెడ్డి, ప్రెసిడెంట్ గుర్రం చిన్న అల్లూరయ్య, కొత్త శ్రీను, ఉపాధ్యాయులు దూళిపాల రాఘవ శర్మ, సుబ్బారెడ్డి, ఇన్నమూరి శ్రీను, రామాంజనేయులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామంలో ముమ్మరంగా పంచాయితీ మరమ్మత్తులు



**కలువాయి జూన్ 27 ప్రభాతవార్త :** కలువాయిలోని పడమటి వీధిలో 16 బూత్ నందు పంచాయితీ సిబ్బంది శుక్రవారం నుండి ముమ్మరంగా మరమ్మత్తుల పనులు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆప్రాంతంలోని వీధులైట్లు,డ్రైనేజి మరమ్మత్తు పనులు మురికి తొలగింపు తదితర పనులను చేపట్టారు.టిడిపి పార్టీ టౌన్ అధ్యక్షులు చిల్లకూరు ప్రసాద్ జరుగుతున్న పనులపై సమీక్షించారు.

## సర్పంచిని పరామర్శించిన రాదన్న



**కోవూరు జూన్ 27 ప్రభాతవార్త :** కోవూరు మండలం మోడె గుంట గ్రామ పంచాయితీ సర్పంచ్ సీనియర్ వైఎస్ఆర్ పార్టీ నాయకులు కోదూరు వెంకటరమ ణా రెడ్డి అనారోగ్యంతో ఆసుపత్రికి చికిత్స పొందుతు న్నా రు. ఈ మేరకు శుక్రవారం సాయింత్రం విషయం తెలుసుకున్న జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ ఉపాధ్యా క్షులు మాజీ ఏఎంసి చైర్మన్ పచ్చిపాల రాధా కృష్ణారెడ్డి, ఆయనను పరామర్శించారు. వైద్యులను అడిగి ఆయన ఆరోగ్య పరిస్థితిపై వాకబు చేశారు. అనంతరం వారి కుమారుడు శ్రీదర్‌రెడ్డి, ,శశిదర్‌రెడ్డి,లతో మాట్లాడి ఈ సమయంలో ధైర్యంగా ఉండాలనితెలియజేశారు.ఈకార్యక్రమంలోఆయన వైసిపి యువనాయకులు సాయియశ్వంత్‌రెడ్డి, తదితరులున్నారు.

## సేంద్రీయ ఎరువుల తయారీపై అవగాహన కలిగిఉండాలి



**కావలిరూరల్, జూన్27 ప్రభా తవార్త :** విండోస్ విధానం ద్వారా సేంద్రీయ ఎరువుల తయారీపై కా వలి ము న్సిపల్ కమీషనర్ జి.శ్రా వణ్‌కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం కావలి పట్టణం ఉత్తర శివా రు లోఉన్న డంపిం గ్‌యార్డ్‌లో శిక్షణ కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. విండోస్ విధానం ద్వా రా సేంద్రీయ ఎరువులు ఏ విధంగా తయారుచేయాలి అనేఅంశంపై సంబంధిత వార్డు సెక్రటరీలకు అవ గాహన కల్పించి మాట్లాడారు. ప్రతి వార్డులోనూ విండోస్ విధానం ద్వారా సేంద్రీయ ఎరువులు తయారు చేస్తున్నట్లు తెలియచేశారు. రాష్ట్రపురపాలకశాఖామంత్రి పొంగూరు నారాయణ, కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటకృష్ణారెడ్డిల సహకారంతో కావలి మున్సిపాలిటిని స్వచ్ఛమున్సిపాలిటీగా చేసేందుకు కృషి చేస్తున్నామని తెలియచేశారు. తడిచెత్త, పొడిచెత్తను వేరుచేసి తడిచెత్తను కంపోస్టుగా తయారుచేసే ప్రక్రియను మొదలుపెట్టడం జరుగుతుందని తెలియచేశారు. గత రెండునెలల నుండి కూరగాయల మార్కెట్ లోఉత్పత్తి అయ్యే కూరగా యల చెత్తనుతీసుకువెళ్లి కంపోస్టులో బెడ్‌లరూపంలో తయారుచేయడం జరుగు తుందన్నారు. ఎమ్మెల్యే దగుమాటి ఆదేశాలతో ఈ విధానాన్ని ఇంకాముందుకు తీసుకువెళ్లాలని తడి,పొడి చెత్తను వేరుచేసే కార్యక్ర మాన్ని ప్రతివార్డులో తీసుకువెళ్లడం జరుగుతుందని తెలియచేశారు. కావలి పట్ట ణంలో 28 సెక్రటరి యేట్స్, 40 వార్డులు ఉన్నాయని ప్రతి ఒక్క సెక్రటరియేట్స్ పరిధిలో ఒక మైక్రోపాకెట్ చొప్పున 28మైక్రో పాకెట్స్ తడిచెత్త, పొడిచెత్తగా వేరుచేసి కంపోస్టుయార్డ్‌కు తీసుకురావడం జరుగు తుం న్నారు. 28 మైక్రో పాకెట్స్ నుంచి దాదాపు 10 టన్నుల తడిచెత్తను కంపోస్టుయార్డ్‌కు తీసుకురావడం జరు గుతుందన్నారు. ప్రజలు వారి ఇంట్లోని తడిచెత్తను హోమ్‌కంపోస్టు పద్దతిలో ఈవిధంగా తయారు చేసుకుంటే కావలిలో చెత్త అనేది తగ్గించవచ్చని తెలియచేశారు. ప్రజలు భాగస్వాములై స్వచ్ఛకావలిని త్వరగా నిర్మించుకోవాలని తెలిపారు.

## జనతా గ్యారేజిని ప్రారంభించిన చైర్‌పర్సన్ సుప్రజా మురళి



బుచ్చి జూన్ 27 ప్రభాతవార్త బుచ్చి రెడ్డిపాళెం ప్రసాద్, పవన్ అనే ఇద్దరు నిరు ద్యోగులు నూతనంగా ఏర్పాటు చేసినజనతా గ్యారేజిని చైర్‌పర్సన్ మోర్ల సుప్రజా మురళీ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు స్వయం శక్తిపైన ఆధారపడి ప్రసాద్,పవన్ జనతాగ్యారేజి ఏర్పాటు చేయ డం అభినందనీయమని అన్నారు. వారు ప్రారంభించిన జనతాగ్యారేజి దినదినాభివృద్ధి చెందాలని కాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చీర్ల ప్రసాద్‌యాదవ్, నాయకులు విల్సన్, బట్టా ప్రవల్లిక, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ ఆధారిత హాజరుతోనే పౌష్టికాహారం ఇవ్వాలి

సీతారామపురం జూన్ 27 ప్రభా తవార్త ఇకపై అంగన్‌వాడీ కేంద్రా లలో ముఖ ఆధా రిత హాజరుతోనే అంగన్‌వాడీ కార్యకర్తలు పౌ ష్టికా హారం పంపిణి చేయాలని ఐసిడిఎస్ సూపర్‌వైజర్ షేక్.షాను అన్నారు. ఆమె శుక్రవారం స్దానిక స్రీ శక్తి భవనంలో నిర్వ హించిన అంగన్‌వాడీ సెక్టార్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు.అంగన్‌వాడీ కేంద్రాలలోని చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యాబోధన చేస్తు చిన్నారుల చేత ఇతర అభ్యసన కార్యక్రమాలు చేయించాలని అన్నారు. కేంద్రాల నిర్వహణలో సమయపాలన పాటిస్తు ప్రీస్కూల్ కార్యక్రమాలను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. అలాగే యాప్‌లకు సంబందించి పెండింగ్‌లో ఉన్న డేటా నమోదును ఈనెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు.ఈకార్యక్రమంలో యాక్టింగ్ సూపర్‌వైజర్ రత్తమ్మ,అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## జులై 9న దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి

**తోటపల్లిగూడూరు, జూన్ 27, ప్రభాతవార్త** తోటపల్లిగూడూరు మండలం పేదూరు అంగన్‌వాడీ సెక్టార్ సమావేశం ఇందుకూరు పేట ప్రాజెక్టు కార్యదర్శి ఎస్‌కే మస్తానమ్మ ఆధ్వర్యంలో ముంగల దొరువు గ్రామంలో జరిగింది. ఈ సమావేశానికి సీఐటీయు మండల కార్యదర్శి మారుబోయిన రాజా, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా ట్రెజరర్ మధుసూదనమ్మ పాల్గొని మాట్లాడుతూ జులై 9 దేశ వ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని లేబర్ కోడ్స్ రద్దు చేయాలని అంగన్‌వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని మినీ సెంటర్లు మెయిన్ సెంటర్లుగా మారుస్తూ ఇచ్చిన జీవోని వెంటనే అమలు చేయాలని గ్రాడ్యూటీ జీవో మార్పు చేయాలని, బాల సంజీవని యాప్‌లో మార్పులు చేయాలని, ఎఫ్ఆర్ఎఫ్ రద్దు చేయాలని నిబంధనల పేరుతో తల్లికి వందనం కోతలు వద్దని తెలుగుదేశం కూటమి ఎన్నికల్లో వాగ్దానం చేసినట్లుగా తల్లికి వందనం నగదును అర్హులైన విద్యార్థులందరికి నిబంధనలు సడలించి తల్లుల ఖాతాల్లో జమ చేయాలని, అడ్డగోలు నిబందనలతో దాదాపు 9 లక్షల కుటుంబాలకు అన్యాయం జరిగే అవకాశం ఉందని, ఆదాయ పరిమితిని సడలించి గ్రామాల్లో 2.5 లక్షల పట్టణాల్లో 3 లక్షల లోపు ఆదాయం ఉన్న కుటుంబాలన్నింటిని తల్లికి వందనం వర్తింపచేయాలని, ఆదాయంతో నిమిత్తం లేకుండా ప్రభుత్వ పాఠశాలల్లో చదివే వారందరికి అమలు చేయాలని, ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి, ఇంటర్‌లో అడ్మిషన్లు అయిన వెంటనే వారికి కూడా నగదు చెల్లించాలని, స్కీం వర్కర్స్, వివిధ శాఖల్లో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కూడా ఈ పథకాన్ని వర్తింపచేయాలని గత ప్రభుత్వం విదించిన షరతులను నాడు విమర్శించిన కూటమి నేతలు నేడు అంతకు మించిన షరతులు పెట్టి లబ్దిదారులతో పాటు నగదును కూడా తగ్గించడం సరికాదు. రూ.15వేలు నేరుగా తల్లులకు చెల్లిస్తామని, ఇప్పుడు రూ.2వేలు మినహాయించారని కుటుంబంలో ఎంతమంది పిల్లలున్నా ఇస్తామని చెప్పి ఫీజు రియింబర్స్ మెంట్ పొందుతున్న కుటుంబంలోని విద్యార్థులకు ఈ పథకం అమలు కాకుండా మినహాయించడం హామీ ఉల్లంఘనేనని ఇంత వరకు ఫీజు రియింబర్స్‌మెంట్ ఎవరికి ఇవ్వకుండానే ఆ పేరుతో తల్లికి వందనం పై కోత విధించడం అన్యాయమని, విద్యాహక్కు చట్టం కింద ప్రైవేటు స్కూళ్లలో చదువుతున్న వారి తల్లులకు కాకుండా నేరుగా స్కూళ్ల మేనేజ్‌మెంట్ ఖాతాలకు చెల్లించడం ప్రభుత్వ విద్యను దెబ్బతీయడమేనని గ్రామ, వార్డు సచివాలయాలలో వచ్చే ఫిర్యాదులను సత్వరం పరిష్కరించి అర్హులందరికి ఈ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పేదూరు అంగన్‌వాడీ సెక్టార్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షురాలు మస్తానమ్మ, కార్యదర్శిగా పావని, ట్రెజరర్‌గా గిరిజమ్మ, సహాయ కార్యదర్శిగా కామాక్షమ్మ, ఉపాధ్యక్షురాలుగా సుమ, కమిటీ సభ్యులు కవిత, సక్కుబాయమ్మ, కీర్తి ఎన్నుకోబడ్డారు.

## దాతృత్వాన్ని చాటుకుంటున్న నిర్మల్ కుమార్




**నెల్లూరు రూరల్, జూన్ 27, ప్రభాత వార్త** పేదరిక నిర్మూలన లక్ష్యంగా టైటస్ నిర్మల్ కుమార్ ప్రయత్నంతో అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. నిజాయితీ నిబద్ధతతో సేవ చేస్తూ ఒకరికి సహాయ పడటంలో ఉన్న తృప్తి ఎక్కడ లేదని ఆయన చెప్పే మాటలు ప్రతి హృదయాన్ని కరిగింపచేస్తాయి. ఆ బైండింగ్ హోప్ ట్రస్ట్ చైర్మన్ టైటాస్ నిర్మల్ కుమార్ నిరుపేదలకు అండగా ఉండటంలో ఎప్పుడు ముందుంటారు. శుక్రవారం కొండాయపాలెం ట్రస్ట్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గాలి,వర్షం, వెలుతురు మనం అడగకుండానే మనకు అందిస్తున్నాయని అన్నారు. నిజాయితీ నిస్వార్ధంగా సహాయం సేవా అందిస్తే మనకు కూడా మంచి జరుగుతుందన్నారు. తమ సంస్థ పబ్లిక్ రిలేషన్ సొసైటీ ఆఫ్ ఇండియా అమరావతి చాప్టర్‌తో కలిపి 350 మందికి ఒక్కొక్కరికి 1500 రూపాయల విలువైన న్యూట్రిషన్ ఫుడ్ ప్యాకెట్లు గత ఐదు సంవత్సరాల నుంచి ప్రతినెల అందజేస్తున్నామన్నారు. ఈరోజు ప్రత్యేకంగా ఒక పేద దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతూనా మహిళలకు 25 వేల తోపుడు బండిని పూల వ్యాపారం కోసం అందించారు. ఈ కార్యక్రమంలో జయ ప్రకాష్. డేవిడ్ లివింగ్స్టన్.క్రాంతి కుమార్ వరలక్ష్మి, భవాని, జి రవీంద్ర, మరియమ్మ, శశిదేవి, రూతు బినామీ, బాబు, ఎస్ఆర్ఎం యూనివర్సిటీ విద్యార్థులు పాల్గొన్నారు.

## వీధి దీపాలకు మరమ్మత్తులు



కందుకూరు, జూన్ 27, ప్రభాతవార్త కోవూరు పంచాయతీలో వీధి దీపాలకు మరమ్మత్తులు చేయించినట్లు సర్పంచ్ ఆవుల మాధవరావు తెలిపారు. శుక్రవారం మండలం లోని కోవూరు పంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో వీధి లైట్ల కు మరమ్మత్తులుచేయించారు. మాధవరావు మాట్లాడుతూ వీధి దీపాలు మరమ్మత్తులకు గురై వీధి దీపాలు వెలగడం లేదని గుర్తించడం జరిగిందన్నారు. సర్పంచ్ పర్య వేక్షణలో విద్యుత్ సిబ్బంది మరమ్మత్తులు చేశారు. అదే విధంగా ఓవర్ హెడ్ ట్యాంక్‌ను క్లోరినేషన్ చేయించినట్లు వివరించారు. పంచాయతీ కార్యదర్శి నరసింహ పాల్గొన్నారు.

## రక్తదాన అవగాహన మీద సైకిల్ యాత్ర చేస్తున్న సాయిరామ్‌ని సత్కరించిన కొట్టే వెంకటేశ్వర్లు



**ఉదయగిరి, జూన్ 27, ప్రభాతవార్త** రక్తదానం మీద అవగాహన కల్పిస్తూ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో సాయిరామ్ గత 50 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్‌యాత్ర చేస్తూ సుమారు 1300 కిలోమీటర్లు పూర్తి చేసుకుని ఉదయగిరి చేరుకున్న సందర్భంగా జనసేన పార్టీ ఉదయగిరి నియోజకవర్గ పీఓసీ కొట్టే వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జనసేన పార్టీ తరుపున సైకిల్ యాత్ర చేస్తున్న సాయిరామ్‌ని అభినందించి సత్కరించి వారికి శక్తి కోసం బాదం పప్పు, జీడి పప్పు అందించడం జరిగింది. ఈ సందర్భంగా కొట్టే వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 50 రోజులుగా నిర్విరామంగా రాష్ట్ర వ్యాప్తంగా 1300 కిలోమీటర్లు రక్తదాన అవగాహన యాత్ర చేయడం చాలా గొప్ప విషయమని, వయసు మీరిన కూడా సాయి రామ్ దృఢ సంకల్పంతో రక్తదానం మీద ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ప్రజలను చైతన్య పరుస్తున్నందుకు వారికి జనసేన పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది. పవన్ కళ్యాణ్ జన్మ దినం సందర్భంగా జనసేన పార్టీ తరుపున ఉదయగిరి నియోజకవర్గం పరిధిలో నర్తదాన శిబిరం ఏర్పాటు చేసి సాయిరాం ఆహ్వానించి గౌరవించుకుంటామని తెలపడం జరిగింది. జనసేన జిల్లా కార్యదర్శి అల్లూరి రవీంద్ర, నియోజకవర్గ సీనియర్ నాయకులు నిమ్మలపల్లె రామ చైతన్య, కమతం శ్రీను, వరికుంటపాడు మండల అధ్యక్షుడు రసూల్ పటాన్, జనసేన నాయకుడు నాగేళ్ళ పవన్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపవనిలో నూతన కమిటీ



**లింగసముద్రం, జూన్ 27, ప్రభాతవార్త** అంగన్‌వాడీలపై సాధికార సర్వేలో నమోదైన ప్రభుత్వ ఉద్యోగి రూ.12000 జీతం అనే అంశాలను తొలగించాలని సీఐటీయు జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు, అంగన్‌వాడీ పెద పవని సెక్టారన మీటింగ్ చిన్న పవని గ్రామంలో జరిగింది. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని, 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని అన్ని రకాల యాప్‌లను రద్దు చేసి ఒకే యాప్ కింద తీసుకురావాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని కోరుతూ, జులై 9వ తేదీన దేశ వ్యాప్తంగా సమ్మె జరుగుతుందని, ఈ సమ్మెలో భాగంగా పెద్దపవని సెక్టార్‌లో ఉన్నటువంటి అంగన్‌వాడీ సెంటర్లు మూసివేసి నిరసన వ్యక్తం చేయాలని ఆయన కోరారు. అనంతరం 9 మందితో నూతన కమిటీ ఏర్పడింది. అధ్యక్షులుగా ఎస్.రమణ, కార్యదర్శిగా పి.శైలజ, కమిటీ సభ్యులుగా కే.సుభాషిణి, ఎం.మమత, ఏ.విద్యావతి, ఎస్.సుజాత, డి.విజయ్‌కుమారి, మౌనిక, టి.రేవతి ఎన్నికయ్యారు. సీఐటీయు గుడ్లూరు మండల కార్యదర్శి కొట్టే వెంకయ్య, ఏ.జ్యోతి, జి.శ్యామల, శ్యామ్‌ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## చెంచులక్ష్మీపురం లో పరిసరాల శుభ్రతపైన అవగాహన




**బిట్రగుంట జూన్ 27 ప్రభాతవార్త :** బోగోలు మేజర్ పంచాయతీ లోని చెంచు లక్ష్మీపురం లో శుక్రవారం పరిసరాల శుభ్రతపైన ప్రజలకు ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం అవగాహనకలిగించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, చెత్త రిక్షాలు వచ్చినప్పుడు చెత్తను అందించాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి షేక్ అబ్దుల్ జహీర్, సచివాలయం కార్యదర్శి మంజుల, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు..

# ఘనంగా విద్యుత్ భద్రత వారోత్సవాలు



### ప్రతి సంవత్సరం జూన్ 26 నుంచి జులై 2వరకు విద్యుత్ భద్రతా వారోత్సవాలు

### - స్మార్ట్ ఎనర్జీ- సేఫ్ నేషన్ నినాదంతో నిర్వహణ



**నెల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం** విద్యుత్ భవన్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాలను శుక్ర వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఇంజనీర్ వి.విజయన్ మాట్లాడుతూ విద్యుత్ భద్రత వారోత్సవాలు జిల్లాలో అన్ని డివిజన్‌లలో ఈనెల 26వ తేదీ నుండి జరుగు తున్నాయని, రేపు నెల 2వ తేదీ ముగుస్తాయి అని తెలిపారు. వినియోగదారులకు విద్యుత్ భద్రతపై అవగాహన కార్యక్రమంలో ప్రతి ఉద్యోగి పాలుపంచుకోవాలని తెలిపారు. విద్యుత్ వినియోగదారుల్లో విద్యుత్ భద్రతపై అవగాహన పెంపొందించడం, విద్యుత్ ప్రమాదాలను తగ్గించడమే ఈ వారోత్సవాల లక్ష్యం అని తెలిపారు. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వం స్మార్ట్ ఎనర్జీ- సేఫ్ నేషన్ నినాదంతో ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. వీటిలో భాగంగా అధునాతన సాంకేతికలు బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టం, ఎలక్ట్రికల్ వెహికల్ ఛార్జింగ్ స్టేషన్లు, రూఫ్ టాప్ సోలార్ ఇన్ స్టాలేషన్ సంబంధించి భద్రత ప్రమాణాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని తెలిపారు. వేసవిలో విద్యుత్ వాడకం పెరుగుతుంది. ఎండల నుంచి ఉపశమనం కోసం ఏసీలు, కూలర్లు, ఫ్యాన్లు వంటి ఎలక్ట్రికల్ గృహోపకరణాల వాడకం అధికమైంది. ఈ నేపథ్యంలో ముఖ్యంగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్ని ప్రమాదాలు సంభవించి విలువైనఆస్తి, ప్రాణ నష్టంజరిగే ప్రమాదం ఉంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కార ణంగా జరిగే ప్రమాదాలను నివారించేందుకు చర్య లు చేపట్టుతున్నామని ఎస్ఈతెలిపారు. షార్ట్ సర్క్యూట్‌కు కారణాలు, నివారణ చర్యలకు ఆయన వివరించారు. ప్రమాదాలకు ముఖ్య కారణాలు ఇవిః లోడ్‌కు తగినట్టు కాకుండా తక్కువ గేజ్ విద్యుత్ వైర్లను వినియోగించడం, నాణ్యతలేని తక్కువ గేజ్ వైర్లను వాడటం, తగిన సామర్థ్యం లేని వైర్లతో ఏసీలు, హీటర్లు వంటివి వాడటం, వైర్ల సామర్థ్యానికి మించి ఎంసీబీ, ఎంసీసీబీలను బిగించడం, ఎర్త్ వైరు ఫేజ్ వైరు కన్నా చిన్నది వాడటం, ఎర్త్ పీట్ లేకపోవడం, ఉన్నా నిర్వహణ సరిగా లేకపోవడం, 25 ఏళ్లు దాటిన తర్వాత విద్యుత్ వైర్లు, ఎంసీబీ, ఎంసీసీబీలను మార్చకపోవడం, తడి చేతులతో స్విచ్‌లు ఆన్, ఆఫ్ చేయరాదు, అతుకుల విద్యుత్ తీగలు ఉంటే వెంటనే మార్పించుకోవాలి, తక్కువ ఎత్తులో తీగలు ఉంటే విద్యుత్ సిబ్బందికి సమా చారం ఇవ్వాలి. అనధికారికంగా ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ఫీజులు మార్చడం, మరమ్మత్తులు చేయడం చేయొద్దు.

**విద్యుత్ పరకిరాల నిర్వహణ ఇలాః** వేసవి కాలంలో ఏసీల వినిఓగం ఎక్కువగా ఉంటుంది ఎప్పటికప్పుడు ఏసీలను సర్వీసింగ్ చేయించాలి, తగిన సామర్థ్యం ఉన్న వైర్లతోనే ఏసీలు, ఎలక్ట్రానిక్స్, ఎలక్ట్రికల్ పరికరాలను ఉపయోగించాలి, తక్కువ సామర్థ్యం గల వైర్లతో ఏసీలను వాడకూడదు, ఎంసీబీ, ఎంసీసీబీ రేటింగ్‌ను విద్యుత్ వైర్ల సామర్థ్యానికి సమానంగా ఉన్నవి మాత్రమే వాడాలి. తగిన రేటింగ్ ఉన్నవే వాడాలి. కిలో వాట్ కన్నా ఎక్కువ సామర్థ్యం ఉన్న ప్రతి ఇల్లు/షాప్/మాల్/ఆఫీసులో తప్పనిసరిగా ఈఎల్‌సీబీలు వాడాలి. 20 ఏళ్ల దాటిన విద్యుత్ వైర్ల సామర్థ్యాన్ని పరీక్ష చేయాలి, 25 ఏళ్లు దాటిన విద్యుత్ వైర్లలో ఇన్సులేషన్ పాడవుతుంది. కనుక తప్పనిసరిగా మార్చాలి. ప్రతి ఇంటిలో న్యూట్రల్‌కు, ఎర్తింగ్‌కు ఎర్త్ పిట్స్ ఏర్పాటు చేయాలి, వేసవిలో తప్పనిసరిగా ఎర్త్ ఫిట్స్‌ను నీటితో నింపాలి, ఇల్లు/షాపు/ఆఫీసు/షాపింగ్ మాల్‌లో ఎక్కువ సర్క్యూట్‌గా డివైడ్ చేసి, లోడుకు తగినంత వైర్ల సామర్థ్యాన్ని వాడాలి. ఇవి కూడా ముఖ్యమేః ఇల్లు/షాపు/ఆఫీసుకు 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ద్వారా విద్యుత్ సరఫరా అవుతున్న సమయంలో షార్ట్ సర్క్యూట్ జరిగితే 20 రేట్లు అంటే 2600 యాంప్స్ విద్యుత్ ఉత్పన్నమవుతుంది. దీని వల్ల అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. షార్ట్ సర్క్యూట్ అంటే న్యూట్రల్ వైరు, ఎర్తింగ్ వైరు ఫేజ్ ఫేజ్ వైర్‌తో కలవడం, అర్హత, లైసెన్స్ గల ఎలక్ట్రిసియన్, ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్‌తో మాత్రమే పనులు చేయించాలి. ఇంటి లోపల ఐసోలేటెడ్ స్విచ్చు వాడుకూడదన్నారు. విద్యుత్ వైర్లు, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ గృహోపకరణాలను ధరతో సంబంధం లేకుండా నాణ్యమైనవి మాత్రమే ఉపయోగించాలి, వేసవి నేపథ్యంలో పైన చెప్పిన విషయాలపై విద్యుత్ వినియోగదారులు, ప్రజలు జాగ్రత్తలు తీసుకుంటే అగ్ని ప్రమాదాలను నివారించే అవకాశం ఉంటుంది. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ శ్రీశేషాద్రి బాల చంద్ర, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ టౌన్ ఎం.శ్రీధర్, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్స్ అశోక్, సునీల్, కిరణ్, రవి చంద్ర, అసిస్టెంట్ ఇంజనీర్స్, ఆపరేషన్, మెయింటనెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## అస్తవ్యస్తంగా యాదవపాలెం లో డ్రైన్లు



**బిట్రగుంట జూన్ 27 ప్రభాతవార్త:** బోగోలు మేజర్ పంచాయతీ లోని యాదవపాలెంలో అస్తవ్యస్తంగా డ్రైన్లు ఉండటంతో వర్షాకాలం లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. వర్షాకాలం లో డ్రైన్లు నిండిపోయి పొంగిపోవడంతో ప్రజలు అసౌకర్యంకు గురివుతున్నారు. డ్రైన్లు బాగాలేకపోవడంతో దోమల బెడద ఎక్కువ గా ఉంది. ఇకనైనా పాలకులు, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## సింహాద్రి రావు కు దళితసంఘాల అభినందనలు



**బిట్రగుంట జూన్ 27 ప్రభాతవార్త:** బోగోలు మండలం ముంగమూరు భవాని ఎడ్యుకేషనల్ సొసైటీ ఆదరణ కేంద్రం డైరెక్టర్ డాక్టర్ కట్టిపల్లి సింహాద్రిరావు ఈనెల 24న ప్రపంచ బుక్ ఆఫ్ రికార్డ్ తీసుకున్న సందర్భంగా నెల్లూరు జిల్లా దళిత సంఘాల సభ్యులు శుక్రవారం ఆయన నివాసంలో కలిసి ఘనంగా సన్మానించడం జరిగి ంది, ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్లు సాల్మన్ రాజు మాట్లాడుతూ సింహాద్రి రావు సమాజంలో చేస్తున్న స్వచ్ఛంద సేవ ప్రశంసనీయమని హెచ్ ఐ వి వారికి ఆదరణ కేంద్రం ఏర్పాటు చేసి తద్వారా ఎంతోమందికి అన్ని వసతులు ఏర్పాటు చేసి వారిని హక్కున చేర్చుకోవడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో గంగపట్నం సతీష్, ముసలి నరేంద్ర,పొంగుళూరి సుధాకర్,దానం మాల్యాద్రి, ఉసురుపాటి వెంకటరమణయ్య, వేణుగోపాల్, కాకాని యస్వంత్,అంబేద్కర్ ఇండియా మిషన్,మాల పరిరక్షణ వేదిక,అంబేద్కర్ ఆర్మీ తదితర సంఘాల సభ్యులు పోల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులపై అప్రమత్తత అవసరం



**నెల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం :** మలేరియా, సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహాయ మలేరియా అధికారి వి.నాగార్జునరావు అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే సందర్భంగా నగరంలోని కొండాయపాలెం గేటు, ఉమ్మారెడ్డి గుంట ప్రాంతాలలో కీటక జనిత వ్యాధులు, సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. వర్షపు నీటి నిల్వలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో దోమలు వృద్ధి చెంది జ్వరాలు వచ్చే అవకాశం ఉందన్నారు. దీనిపై లార్వా సర్వే ఖచ్చితంగా చేయాలని సిబ్బందికి సూచించారు. క్షేత్ర స్థాయిలో తీసే రక్త పూత నమూనాలను సకాలంలో ల్యాబ్‌కు ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌యుఒ జయరాములు, ఎస్‌యుఒ నెల్లూరు-2 సీహెచ్ రామారావు, ఆరోగ్య సహాయకులు శ్రీనివాసులురెడ్డి, సుబ్రహ్మణ్యం, ఏఎన్ఎంలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనకు కృషి చేయండి



**నెల్లూరు అగ్రికల్చర్, జూన్ 27, ప్రభాతవార్త :** స్వర్ణాంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా నెల్లూరు రూరల్ మండల ఎంపీడీఓ వి.శైలేంద్ర కుమార్ కాకుపల్లి గ్రామ పంచాయతీలో పర్యటించారు. డోర్ టు డోర్ చెత్త సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు. పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రతతోనే వ్యాధులు దరిచేరవని ప్రజలకు సూచించారు. గ్రామాలలో చెత్త నిల్వలు, వ్యర్థపదార్థాలు పెరగకుండా చూసుకోవాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. సచివాలయ సిబ్బందికి పంచాయతీ కార్యదర్శికి స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర పై పలు సూచనలు జారీ చేశారు.

## జీవాల జీవన ప్రమాణాలు పెరిగేందుకు నట్టల నివారణ



**నెల్లూరు అగ్రికల్చర్, జూన్ 27, ప్రభాతవార్త ;** రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ద్వారా నిర్వహిస్తున్న గొర్రెలు, మేకల ఉచిత నట్టల నివారణ కార్యక్రమంలో భాగంగా నెల్లూరు నగరంలోని వెంకటేశ్వరపురం, భగత్ సింగ్ కాలనీలలో ఉచిత నట్టల నివారణ కార్య క్రమం ఉపసంచాలకులు డాక్టర్ టి.సోమయ్య నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో భాగంగా 466 గొర్రెలకు మేకలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ వారు గొర్రెలు, మేకలకు ఉచితంగా ఏడాదిలో నాలుగు సార్లు నట్టల నివారణ మందులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. దీంతో జవాల యొక్క జీవన ప్రమాణాలు పెరగడంతో పాటు అధిక బరువుతో ఎక్కువ మాంసం ఉత్పత్తి చేయటం ద్వారా జీవాల పోషకులకు అధిక ఆదాయం లభిస్తుందన్నారు. అలాగే వ్యాధి నిరోధక శక్తి పెరిగి మరణాల శాతం తగ్గుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకుని గొర్రెలు, మేకల యజమానులు తమ జీవాల జీవన ప్రమాణాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ టి.సోమయ్య తో పాటు ఉపసంచాలకులు డాక్టర్ జి.కృష్ణమూర్తి, పశు రోగ నిర్ధారణ కేంద్రం వైద్యులు డాక్టర్ చైతన్య కిషోర్, లైవ్ స్టాక్ సహాయకులు పి.శ్రీనివాసులు, స్వర్ణలత, ఎం.కుమార్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అంతరాయానికి శాశ్వత పరిష్కారం కల్పించండి



**మనుబోలు జూన్ 27 ప్రభాతవార్త :** మనుబోలులో నిరంతరం విద్యుత్ విషయంలో ఏదొక ఒక సమస్య వస్తుందని జనసేన పార్టీ మండల అద్యక్షులు పెనుబాక ప్రసాద్ తెలిపారు. విద్యుత్ సమస్యనుప రిష్క రించాలని ట్రాన్స్‌కో అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సాగునీటి సంఘం టిసి మెంబర్ పెనుబాక మహేష్, జనసేన పార్టీనాయకులు మండల కార్యదర్శి ఖాదర్ వలీ , జాకీర్, ఉదయ్ సురేష్, పోలయ్య ,కంటే సుధాకర్,కాగితాలపూరు మహేష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## చెరువు కట్టకు రివిట్ మెంట్ నిర్మించాలి



**సీతారామపురం జూన్ 27 ప్రభాతవార్త :** సీతారామపురం మండలంలోని ప్రధాన చెరువులలో ఒకటైన సీతారామపురం ఎర్రచెరువు కట్టపై పూర్తి స్థాయిలో రివిట్‌మెంట్‌ను నేర్మించి చెరువు లోతట్టు గ్రామాలు పంటలను కాపాడాలని ఊరచెరువు ముంపు గ్రామల ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇటీవల 167 బి జాతీయ రహదారి సీతారామపురం ఎర్ర చెరువుపై నేర్మించారని అయితే కాంట్రాక్టర్ ఒర చెరువుపై రివిట్‌మెంట్‌ను కొంత మేర నిర్మించి కొంత దూరం వదిలి వేయడంతో చెరువు నిండినప్పుడు రివిట్‌మెంట్ నిర్మాణం లేని చోటు నుండి కట్టకోసుకొని పోయి చెరువు కట్ట కింద వున్న రాజుగారి కొట్టాలు, ఏనుగుల వారి కొట్టాలు, నూతివారి కొట్టాలు గ్రామాలు సుమారు 545 ఏకరాలు ఆయకట్టు భూమి దెబ్బతినే అవకాశం ఉందని వారు వాపోయారు. జాతీయ రహదారి పనులు నిర్మాణం జరుగుతున్నప్పుడు చెరువు కట్ట గతంలో ఉన్న సైజు కంటే పూర్తిగా తగ్గిందని అయితే గతంలో చెరువు నిండిన సమయంలో చెరువు కట్ట తోసుకొని పోయిన ప్రదేశంలో కనీసం రాతి కట్ట రివిట్ మెంట్ కట్టకపోవడం నేషనల్ హైవే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం అర్థమౌతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇరిగేషన్ అధికారులు స్పందించి జాతీయ రహదారి నిర్మాణ పనులలో భాగంగా చెరువు కట్టపై నిర్మించిన రాతి కట్టడం రివిట్‌మెంట్ పూర్తి స్థాయిలో నిర్మించి చెరువు కింద గ్రామాలు భూములను కాపాడాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు ఏనుగుల రూపేష్,కటారి శ్రీనివాసులు,బాషా, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ బకాయిలను వెంటనే చెల్లించాలి




**కావలిరూరల్, జూన్27 ప్రభాతవార్త :** ఉపాధిహామీ పనుల బకాయిలను వెంటనే చెల్లించాలని, రెండువందల రోజులు పనిదినాలు కల్పించి 600 రూపాయలు కూలీ ఇవ్వాలని వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్రకమిటి సభ్యులు టి.మాల్యాద్రి, మండల అద్యక్షులు పి.సీతా రామయ్య, కార్యదర్శి ఎం.రాధాకృ ష్ణయ్య, కెవిపియస్ జిల్లా సభ్యులు కె.జాన్‌లు ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు. కావలి సిపిఎం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఉపాధిహామీ సమస్యల పరిష్కారం కొరకు ఈ నెల 30వ తేదీన కలెక్టర్ కార్యాలయం వద్ద జరగబోయే ధర్నాలో ఉపాధి కూలీలందరూ పాల్గొనాలని కోరారు. ఎన్‌డిఎ బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఉపాధిహామీ పనిని నిర్వీర్యం చేశారని తెలిపారు. 2లక్షల 50వేల కోట్ల రూపాయలు ఉపాధిహామీ పనులకు కేటాయించి పనులు పటిష్టంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కూలీల బకాయిలు చెల్లించాలని, పనిప్రదేశంలో వసతులు కల్పించాలని, సమ్మర్ అలవెన్స్‌లు ఇవ్వాలని కోరారు. పట్టణ ప్రాంతాలలో ఉపాధిహామీ పనులు జరపాలని తెలియచేశారు.

## పారిశుధ్యంపై పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక దృష్టి సారించాలి



**ఇనమడుగు,కోవూరు జూన్ 27 ప్రభాతవార్త :** కోవూరు మండలంలో చెత్త నుంచి సంపద కేంద్రాలు ఉన్న గ్రామ పంచాయతీల కార్యదర్శులు పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరు మండలం ఇనమడుగు గ్రామ పంచాయతీలో శుక్రవారం జరుగుతున్న పారిశుధ్య పనులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కాలంలో పారిశుధ్యంపై కూడా ప్రజావిజ్ఞప్తుల దినంలో వినతిపత్రాలు వస్తున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సంబంధిత పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక చొరవ తీసుకుని ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులను పరిశీలించి ఏ రోజుకారోజు వాటిని యాప్‌లో నమోదు చేయాలన్నారు. పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. అనంతరం ఆయన పంచాయతీ కార్యదర్శి నాగరాజుకు పలు సూచనలు చేశారు.

## రైతుల్లో మరింత అవగాహన కల్పించాలి



**కోవూరు, జూన్ 27 ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాల్లో ప్రస్తుతం ఈఖరీఫ్ సీజన్‌లో వ్యవసాయం సాగు చేసే రైతుల్లో మరింత అవగాహన కల్పించేలా ఆయా మండలాల మండల వ్యవసాయాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత అన్నారు. కోవూరులోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం సబ్ డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎరువులు, పురుగుమందులు రైతులు తమ ఇష్టానుసారంగా వాడడం వలన వాతావరణం కలుషితమవడం కాకుండా సాగు ఖర్చులు పెరిగి దిగుబడి కూడా తగ్గే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని వ్యవసాయ శాఖ సిఫార్సు చేసిన మోతాదులోనే ఎరువులు, పురుగుమందులు వాడుకునేలా రైతుల్లో మరింత అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం వ్యవసాయం సాగు చేసే రైతులు ఈ క్రాప్ బుకింగ్ చేసేలా ప్రతి మండల వ్యవసాయాధికారి తగు చొరవ తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఎరువులు, నీటి యాజమాన్యం పట్ల రైతుల్లో అవగాహన కల్పించి సాగు ఖర్చులు తగ్గించి దిగుబడులు పెంచేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. గ్రామ వ్యవసాయ సహాయకులకు కూడా వారి వారి రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా మండలాల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో ఐదు మండలాలకు సంబంధించిన మండల వ్యవసాయాధికారులు టి. రజని, ఎస్. విజయలక్ష్మి, ఎన్. శ్రీహరి, ఎస్. లక్ష్మి, వి. శశిధర్, తదితరులు ఉన్నారు.

## వృద్ధులకు ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ



**కోవూరు, జూన్ 27 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ చేయాలని ఆదేశాలు ఇచ్చింది. ఈ నేపథ్యంలో 26వ తేది నుంచి 30వ తేది లోగా వృద్ధులందరికీ ఇంటి దగ్గరే రేషన్ పంపిణీ చేసేలా చొరవ తీసుకోవాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. అదేవిధంగా సంబంధిత డీలర్ షాపు సమీపంలో ఉన్న వృద్ధులకు సచివాలయ ఉద్యోగుల పర్యవేక్షణలో ఈ పంపిణీ చేపట్టాలని జాయింట్ కలెక్టర్ ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ఈ నేపథ్యంలో గురువారం నుంచి గ్రామ సచివాలయ ఉద్యోగుల పర్యవేక్షణలో డీలర్లు ఇంటింటికీ వెళ్లి వృద్ధులకు నిత్యావసర సరుకులను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా రేషన్ డీలర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి జీవి కృష్ణారెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సచివాలయ ఉద్యోగుల పర్యవేక్షణలో 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు ఇంటి వద్దనే రేషన్ అందజేస్తున్నామన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఇదే పద్ధతి కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసిస్టెంట్ ఎస్‌కే సల్మ సుల్తానా, తదితరులు ఉన్నారు.

## చెత్త సేకరణపై ప్రజలకు అవగాహన



**బుచ్చి జూన్ 27 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాల గ్రామంలో గురువారం ఎంపిడిఒ నారాయణరెడ్డి,ఎంపిపి మన్నెపల్లి శ్రీనివాసులు, పంచాయితీ సెక్రటరీ ఎండి జలీల్ చెత్త సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా వారు ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను రోడ్డుపైన వేయరాదని, తడి చెత్త,పొడి చెత్తను వేరువేరుగా పంచాయితీ సిబ్బందికి ఇవ్వాలని వారు కోరారు. అలాగే ప్లాస్టిక్ కవర్లు కూడా వాడవద్దని,కవర్లు డ్రైనేజిలలో వేయవద్దని వారు ప్రజలకు విన్నవించారు. ఈకార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ప్రజలున్నారు.

## బెదిరించి దోపిడీలకు పాల్పడే నిందితుల అరెస్టు



**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త :** వ్యసనాలకు బానిసలైన కొంతమంది ఆకతాయిలు దారి కాచి ఒంటరిగా వెళ్తున్న వారిని లక్ష్యంగా చేసుకొని దోపిడీల కుపాల్పడుతున్న ఐదుగురు వ్యక్తులను నవాబు పేట పోలీసులు శనివారం అరెస్టు చేశారు. ఇందులో ఇద్దరు బాల నేరస్తులు ఉండడం గమనార్హం. నవాబు పేట సీఐ జి.వేణుగోపాల్ రెడ్డి తెలిపిన సమాచారం మేరకు ఈనెల 25వ తేదీ అర్ధరాత్రి స్థానిక ఎఫ్ సి ఐ కాలనీకి చెందిన ఒక బ్యాంకు ఉద్యోగి తన కుటుంబ సభ్యులతో మోటార్ సైకిల్ పై వెళుతుండగా ముగ్గురు యువకులు వారిని వెంబడించి రైల్వే స్టేషన్ సమీపంలో అడ్డగించి కత్తులు చూపెట్టి వారి వద్ద నుండి నగదు లాక్కోవడం జరిగింది. అదే రోజు స్థానిక తడికల బజార్ సమీపంలో గల అరుంధతి వాడ వద్ద ఇంటి బయట నిద్రిస్తున్న మహిళను ఇద్దరు వ్యక్తులు కత్తులతో బెదిరించి నగదు దోచుకున్నారు. ఈ రెండు సంఘటనలు పై ఫిర్యాదు అందుకున్న నవాబుపేట పోలీసులు నగర డిఎస్పి సింధు ప్రియ సూచనలతో సీఐ వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ప్రశాంత్ నగర్ జాతీయ రహదారి సమీపంలో ముగ్గురు యువకులను, తడికల బజార్ వద్ద ఇద్దరు వ్యక్తులను శనివారం నవాబుపేట సీఐ ఆధ్వర్యంలో సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుండి రెండు కత్తులు, కొంత నగదు స్వాధీనం చేసుకున్నట్టు పోలీసులు తెలిపారు. త్వరితగతిన కేసులు చేదించడంలో ప్రతిభ కనబరిచిన నవాబుపేట సీఐ వేణుగోపాల్ రెడ్డి, ఎస్సై రెహమాన్, సిబ్బంది బివి నరసయ్య, ఎస్ ప్రసాద్, టి మస్తాన్ రావు, డి సుధాకర్, ఎం వేణు, జి మస్తానయ్య, షేక్ గౌస్ బాషాలను ఎస్పి జి కృష్ణ కాంత్, నగర డిఎస్పి సింధుప్రియ అభినందించారు.

## మనస్తాపానికి గురై యువకుడి ఆత్మహత్య

**నెల్లూరు క్రైమ్, జూన్ 27, ప్రభాతవార్త :** ప్రేమ విఫలమైందనే మనస్తాపానికి గురైన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. నవాబుపేట పోలీసులు తెలిపిన సమాచారం మేరకు స్థానిక వుడ్ హౌస్ సంఘానికి చెందిన సాదా అశోక్ (26) అనే యువకుడు తన ప్రేమ విఫలం కావడంతో శుక్రవారం రాత్రి తన ఇంట్లో సీలింగ్ ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గమనించిన ఇది గమనించిన మృతుని తండ్రి సాదా వెంకటేశ్వర్లు వెంటనే అశోక్‌ను నగరంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించగా తరలించగా, వైద్యులు అతను అప్పటికే మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు శనివారం ఫిర్యాదు అందుకున్న నవాబుపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## ప్రజలు సమస్యలు తెలపండి



**కొడవలూరు, జూన్ 27, ప్రభాతవార్త :** మండలంలో ప్రజా సమస్యలు ఉంటే స్వచ్ఛందంగా ప్రజలు తెలియపరచాలని స్థానిక తహసిల్దార్ కె. స్ఫూర్తి రెడ్డి పేర్కొన్నారు. రైతులు అడంగల్, వన్ బి, ప్రజలు రేషన్ సరుకులు పంపిణీలో సమస్యలు ఉంటే తెలియపరచండి పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ తెలియజేశారు. మండలంలో రేషన్ కార్డు లేని ప్రతి ఒక్కరు గ్రామ సచివాలయంలో నమోదు చేసుకోవాలన్నారు.

## ప్రతిపంచాయతీ కార్యదర్శి స్వయంగా కలెక్షన్ సేకరణ పరిశీలించాలి



**అనుమసముద్రంపేట, జూన్ 27, పభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో శుక్రవారం ఎంపిడిఒ పి.ప్రసన్నకుమారి అధ్యక్షతన పంచాయతీకార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిడి మాట్లాడుతూ ఏఎస్‌పేట మండలంలో ఐవిఆర్ఎస్‌కాల్స్‌కు ఎంపిక కాబడిన అన్ని గ్రామపంచాయతీల్లో ప్రతిరోజు ఉదయం 7 గంటల నుండి 7.30 గంటల వరకు ప్రతి పంచాయతీ కార్యదర్శి స్వయంగా సందర్శించి అక్కడ గ్రామంలో ఉన్న డోర్ టు డోర్ కలెక్షన్ సేకరణను పరిశీలించి ప్రతి ఇంటికి ఐవిఆర్ఎస్‌కాల్స్‌పై అవగాహనపరిచి సంపూర్ణ పారిశుధ్యంలో భాగస్వాములయ్యేలా చూడాలన్నారు. ప్రతి రోజు ఏదో ఒక పంచాయతీకి తాను కాని, డిప్యూటీ ఎంపిడిఒ కాని హాజరవుతామన్నారు. అన్ని పంచాయతీల్లో ప్రతిరోజు ఉదయం 10.30 గంటలకు లోపు అన్ని తాగునీటి ట్యాంకుల్లో క్లోరినేషన్ చేయించి వివరాలను పిఆర్‌వన్ యాప్‌లో అప్‌డేట్ చేయాలని ఆదేశించారు. ప్రతి 15రోజులకు ఒకసారి తాగునీటి ట్యాంకులను శుభ్రపరచి పరిశుభ్రమైన నీటిని అందించాలన్నారు. మండలంలోని 19పంచాయతీల్లో నూటికి నూరు శాతం ఇంటిపన్ను వసూలు చేయాలని, స్వర్ణ పంచాయతీ పోర్టల్ లో అప్‌డేట్ చేయాలన్నారు. ఈనెల 30వ తేదీలోపు 100శాతం హౌస్ టాక్స్‌ప్డేట్, కలెక్షన్ చేయాలని అలా చేయని పంచాయతీ కార్యదర్శులను స్వయంగా డిపిఒ సస్పెండ్ చేస్తారన్నారు. ప్రతి శుక్రవారం ఫ్రైడే యాక్టివిటీస్‌లో భాగంగా బిఫోర్ ఆఫ్టర్ శానిటేషన్ ఫోటోలను విధిగా వ్యాలిడిటీ ఉండేలా పంపాలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఒ , పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## అల్లూరు ఎస్ఐ ను కలిసిన జనసేన నాయకులు



**అల్లూరు, జూన్ 27 ప్రభాతవార్త:** అల్లూరు పోలీస్ స్టేషన్ లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డిని శుక్రవారం జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల కాలంలో అల్లూరులో దొంగలు ఎక్కువగా హల్ చల్ చేస్తున్న సంగతిని వివరించి రాత్రివేళ నిఘా పెంచి దొంగలను వెంటనే పట్టుకొని ప్రజల్లో ధైర్యం నింపాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు కార్తీక్ శర్మ. కత్తుల విజయ్ కుమార్. పేట రాఘవయ్య. చేవూరు సుబ్రహ్మణ్యం. చిన్నంగారి వెంకటరమణ. బుర్రి మల్లికార్జున్. కత్తి అనిల్. విజయ్ తదితరులు పాల్గొన్నారు

**కావలి పురపాలక సంఘము, కావలి**
శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆర్.ఓ.సి.నెం.390/2021/ఏ1 తేది: 27.06.2025

**బహిరంగ వేలం ప్రకటన**

కావలి పురపాలక సంఘమునకు సంబంధించి BSNL Office ప్రక్కన షాపు రూముల నెం. 1 మరియు ముసునూరు నందు గల 4 షాపులలో షాపు నెం. 3 నకు బహిరంగ వేలం పద్ధతిపై అద్దెకు ఇచ్చుటకు తేది 04-07-2025న ఉదయము గం.11.00 లకు పురపాలక సంఘ కార్యాలయపు ఆవరణలో కమీషనరు గారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. సదరు పాటలో పాల్గొనువారు ఈ క్రింది తెలిపిన వాటిని సమర్పించి వేలంపాటలో పాల్గొనవలసినదిగా కోరడమైనది.

1. పాటలో పాల్గొనదలచినవారు రూ.2,00,000/-లు సాల్వేన్సు సర్టిఫికేటు లేదా సరిసమానమైన మొత్తమును జమచేయవలెను.
2. పాటలో పాల్గొనదలచినవారు డిపాజిట్ రూ.1,00,000/-లు చెల్లించవలెను.

పై తెలిపినవి దాఖలు చేసి నిర్ణయించిన ధరావత్తు మొత్తము చెల్లించి వేలంపాటలో పాల్గొనవలెను సంబంధిత వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో సంబంధిత అధికారులను అడిగి తెలుసుకొనవచ్చును. పాటను ఆమోదించుటకు లేదా ఏ కారణము చూపకనే తిరస్కరించుటకు కమీషనరు, కావలి పురపాలక సంఘము వారికి పూర్తి అధికారము కలదు.

కమీషనరు, కావలి పురపాలక సంఘము

కెనరా బ్యాంక్ Canara Bank
**స్పెషలైజ్డ్ ఎ.ఆర్.ఎమ్. బ్రాంచ్**
కెవిసి ఆర్కేడ్, 3వ అంతస్తు, 13-1 ఆర్‌సి రోడ్డు, వాణి నగర్, అవిలాల, తిరుపతి-517501. ఫోన్: 7901626759

**ఋణగ్రహీత/హామీదారు/తనఖాదారులకు సర్ఫేసీ చట్టం-2002 యొక్క సెక్షన్ 13(8) క్రింద REDEMPTION NOTICE**

టు:
1. M/s రెడ్డి రా రైస్ మిల్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు అధీకృత సంతకందారు, సర్వే నెం. 1199-1, జలదంకి గ్రామం & మండలం, SPSR నెల్లూరు జిల్లా-524223.
2. మెస్సర్స్ రెడ్డి రా రైస్ మిల్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్, శ్రీ మారం రాఘవ రెడ్డి, తండ్రి : పెద్ద రాఘవ రెడ్డి, సర్వే నెం.1199-1, జలదంకి గ్రామం మరియు మండలం, SPSR నెల్లూరు జిల్లా-524223.
3. మెస్సర్స్ రెడ్డి రా రైస్ మిల్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీ మారం చిన్న రాఘవ రెడ్డి, తండ్రి : పెద్ద రాఘవ రెడ్డి, సర్వే నెం.1199-1, జలదంకి గ్రామం మరియు మండలం, SPSR నెల్లూరు జిల్లా-524223.
4. మెస్సర్స్ రెడ్డి రా రైస్ మిల్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీమతి మారం పద్మ, భర్త : ఎమ్. రాఘవ రెడ్డి, సర్వే నెం.1199-1, జలదంకి గ్రామం & మండలం, SPSR నెల్లూరు జిల్లా-524223.
5. మెస్సర్స్ రెడ్డి రా రైస్ మిల్, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు పార్ట్‌నర్ శ్రీమతి మారం గీతా కుమారి భర్త : చిన్న రాఘవ రెడ్డి, సర్వే నెం.1199-1, జలదంకి గ్రామం & మండలం, SPSR నెల్లూరు జిల్లా-524223.
6. శ్రీ మారం రాఘవ రెడ్డి, తండ్రి : ఎమ్. పెద్ద రాఘవ రెడ్డి, డి నెం.11-33-970C, 11వ వార్డు, వెంగళరావు నగర్, కావలి, SPSR నెల్లూరు జిల్లా-524201.
7. శ్రీ. మారం చిన్న రాఘవ రెడ్డి, తండ్రి : ఎమ్. పెద్ద రాఘవ రెడ్డి, డి నెం.11-33-970C, 11వ వార్డు, వెంగళరావు నగర్, కావలి, SPSR నెల్లూరు జిల్లా-524201.
8. శ్రీమతి మారం పద్మ, భర్త : మారం రాఘవ రెడ్డి, డి నెం.11-33-970C, 11వ వార్డు, వెంగళరావు నగర్, కావలి, SPSR నెల్లూరు జిల్లా-524201.
9. శ్రీమతి మారం గీతా కుమారి, భర్త : ఎమ్. చిన్న రాఘవ రెడ్డి, డి నెం.11-33-970C, 11వ వార్డు, వెంగళరావు నగర్, కావలి, SPSR నెల్లూరు జిల్లా-524201.
10. శ్రీ మారం రాకేష్ కుమార్ రెడ్డి, తండ్రి : మారం రాఘవ రెడ్డి, డి నెం.11-33-970C, 11వ వార్డు, వెంగళరావు నగర్, కావలి, SPSR నెల్లూరు జిల్లా-524201.

డియర్ సర్/మేడమ్,

విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 సెక్షన్ 13(8) క్రింద తిరిగి పొందు హక్కు ఉపయోగించుకోవాల్సిందిగా కోరుతూ నోటీసు (ఇక మీదట "చట్టం"గా రిఫర్ చేయబడును).

కెనరా బ్యాంక్, ఎఆర్ఎం బ్రాంచ్, తిరుపతి, ఆంధ్రప్రదేశ్ యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు (ఇకపై "సెక్యూర్డ్ క్రెడిటార్" గా రిఫర్ చేయబడును), సదరు సర్ఫేసీ చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద చదవబడు రూల్ 8(6) అనుసరించి మీ అందరికీ ఈ నోటీసును జారీచేయడమైనది.

ఋణగ్రహీత/సంస్థ M/s రెడ్డి రా రైస్ మిల్, తనఖాదారు మరియు హామీదారు (పైన తెలిపిన పేర్లు) వారిని లోను అకౌంట్‌కు సంబంధించిన బకాయి **తేది.01.12.2023** నాటికి **రూ.6,64,15,591.05/- (అక్షరాల ఆరు కోట్ల అరవై నాలుగు లక్షల పదిహేను వేల ఐదు వందల తొంభై ఒక్క రూపాయల ఐదు పైసలు మాత్రమే)** మరియు వడ్డీతో కలిపి మొత్తం చెల్లించవలసినదిగా కోరుతూ కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద **18.12.2023** తేదిన మీకు డిమాండ్ నోటీసును జారీచేయడమైనది.

పైన తెలిపిన డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో ఋణగ్రహీత/సంస్థ, తనఖాదారు మరియు హామీదారులు (పైన తెలిపిన పేర్లు) మీరు విఫలమైనందున **కెనరా బ్యాంక్** యొక్క అధీకృత అధికారి **తేది. 13.08.2024** న మీ సెక్యూర్డ్ ఆస్తులను సదరు చట్టం నందలి సెక్షన్ 13(4) క్రింద లాంఛనాత్మక/**భౌతికంగా స్వాధీనం తీసుకున్నారు** మరియు చట్ట ప్రకారం సదరు స్వాధీనత నోటీసును **ఈనాడు** మరియు **ది హిందూ** వార్తాపత్రికలలో **తేది. 15.08.2024** న ప్రచురించడమైనది.

ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా మీరు **31.05.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ.8,67,74,995.99/- (అక్షరాల ఎనిమిది కోట్ల అరవై ఏడు లక్షల డెబ్బై నాలుగు వేల తొమ్మిది వందల తొంభై ఐదు రూపాయల తొంభై తొమ్మిది పైసలు మాత్రమే)** + వడ్డీ, ఖర్చులు మరియు ఛార్జీలు కలిపి మొత్తంను చెల్లించి బ్యాంకు వారు స్వాధీనం చేసుకున్న మీ ఆస్తులను విడిపించుకొనుటకు సర్ఫేసి యాక్ట్ 2002, సర్ఫేసి నిబంధనలు యొక్క రూల్ 8(6) తో చదవబడి **ఆఖరి మరియు చివరి అవకాశం ఇవ్వబడినది.** ఒకవేళ మీరు చెల్లించుటలో విఫలమైనట్లయితే, దిగువ వివరించిన ఏదేని విధానాల ద్వారా అమ్మకం జరుపుటకు దినపత్రికలో అమ్మకం ప్రకటన ప్రచురితమవుతుంది.(ఎ) ఇటువంటి సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయువారినుండి లేదా సెక్యూర్డ్ ఆస్తులను కొనుగోలు చేయు ఆసక్తి గల వారినుండి కొటేషన్లు ఆహ్వానించుట లేదా (బి) ప్రజలనుండి టెండరు ఆహ్వానించుట లేదా సి) ఇ-వేలం పద్ధతిలో బహిరంగ వేలంను నిర్వహించుట లేదా (డి) ప్రైవేట్ ట్రీటీ. దిన పత్రికలలో అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీకి ముందుగా సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్ 13(8) ప్రకారం మీరు మీ సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనే హక్కు కలిగి ఉంటారు, ఒకవేళ విఫలమైనచో సెక్షన్ 13(8) ప్రకారం ఆస్తిని విడిపించుకొనే హక్కును కోల్పోవుదురు. చట్టం నందు / అమలులోనున్న ఏదైన ఇతర న్యాయ పరిధిలో బ్యాంకునకు ఎలాంటి ఇతర హక్కులకు భంగం వాటిల్లకుండా లేకుండా ఈ నోటీసు జారీ చేయడమైనది.

**తేది: 20.06.2025, ప్రదేశం: తిరుపతి** — **సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్**

## పాఠశాలకు బీరువా బహుకరణ



**లింగసముద్రం, జూన్ 27, ప్రభాతవార్త :** మండలం లోని చిన్న పావని గ్రామ సర్పంచ్ శ్రీ సీత రామయ్య గ్రామంలోని ప్రధాన పాఠశాల అయి న ఎంపీపీ స్కూల్‌కు రూ. 20 వేల విలు వైనబీరు వాదాతలు బహుక రించినట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయుడు మేడికొండ ప్రసాద్‌రావు తెలియ జేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ కాలనీలో 104 వాహన వైద్య సేవలు



**ఉదయగిరి, జూన్ 27, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఉదయగిరి పట్టణంలోని బీసీ కాలనీలో శుక్రవారం మండల వైద్యాధికారిణి వినీత 104వాహన సేవలు అందించారు. ఆమె 68 మం దిని పరీక్షించి ఉచిత ంగా మందులు అందించారు. అనంతరం కీటక జనతా వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఫ్రైడే డ్రైడే పాటించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రభుత్వ వైద్య సేవలను ఉపయో గించు కోవాలన్నారు.

## విజయవంతంగా మన్నే వెంకటరత్నం ప్రమాణ స్వీకారం



**ఉదయగిరి, జూన్ 27, ప్రభాతవార్త :** జైఆంధ్ర సమాచార హక్కు సంఘం ఆంధ్రప్రదేశ్ ఫోర్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన మన్నె వెంకటరత్నం శుక్రవారం విజయవంతంగా ప్రమాణ స్వీకారం చేశారు. దగ్గరలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మన్నె వెంకటరత్నం మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించుకోలేని పీడిత ప్రజల కోసం వారికి అండగా నిలబడడం కోసం ప్రభుత్వ సమాచారాన్ని ప్రజలకు చేరవేయటం కోసం జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం ఏర్పాటు చేయడం జరిగిందని అందులో రాష్ట్ర కోర్ కమిటీ సభ్యునిగా తనను నియమించారని తెలియజేశారు. ప్రమాణ స్వీకారంకి హాజరైన అందరికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ప్రమాణ స్వీకార అనంతరం పలువురు నాయకులు శాలువాతో పూలమాలతో వెంకటరత్నంను సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కామేపల్లి వెంకటరత్నంతో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## హిందూ స్మశానవాటికలో బోరుకు మరమ్మత్తులు

**బిట్రగుంట జూన్ 27 ప్రభాతవార్త :** బోగోలు మండలం విశ్వనాధరావుపేట హిందూ స్మశానవాటిక (రామస్వామిపాలెం వద్ద )లోని బోరుకు శుక్రవారం గ్రామసర్పంచ్ గండూరి మంజుల ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేపట్టారు. గత కొంతకాలంగా స్మశానవాటిక లో బోరు మరమ్మత్తులకు గురికావడంతో స్థానికులు మృతులకు అంత్యక్రియలు నిర్వహించుకొనేందుకు పడుతున్న ఇబ్బందులును గ్రామసర్పంచ్ దృష్టికి తీసుకుని వెళ్ళటంతో మరమ్మత్తులు చేపట్టారు. ఈ కార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి జాలయ్య, ఇంజనీరింగ్ అసిస్టెంట్, స్థానిక నేత గండూరి. శ్రీనివాసులు,మెకానిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో

# వ్యాధి నిర్ధారణకు అధునాతన వైద్య పరికరాలు




**నెల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం** నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్ లో కేవలం 5 నిమిషాల్లోనే క్యాన్సర్ ను నిర్ధారించే అధునాతన వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయని హాస్పిటల న్యూక్లియర్ మెడిసిన్ నిపుణులు డాక్టర్ జీపాళెం సాయి మౌళిక తెలిపారు. దక్షిణ ఆంధ్రప్రదేశ్ ప్రాంతాల్లో ఎక్కడా లేని పీఈటీ- సీటీ స్కాన్ ఒక్క మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లోనే అందుబాటులో ఉందన్నారు. క్యాన్సర్ నిర్ధారణ తర్వాత చికిత్సల్లో పీఈటీ- సీటీ స్కాన్ ఒక విప్లవాత్మక సాధనమని ఆమె కొనియాడారు. క్యాన్సర్ నిర్ధారణలో పీఈటీ- సిటీ పనితీరు ఏంటి చికిత్సలో దాని ఉపయోగాలు ఏంటి అనే దానిపై డాక్టర్ జీపాళెం సాయి మౌళిక ప్రజలకు అవగాహన కల్పించారు. పాజిట్రాన్ ఎమిషన్ టోమోగ్రఫీ(పీఈటీ), కంప్యూటెడ్ టోమోగ్రఫీ(సిటీ) స్కాన్‌ల కలయిక పీఈటీ- సీటీ స్కాన్ అని తెలిపారు. శరీరంలోని అవయవాలు, కణజాలాల క్రియాత్మక (పీఈటీ), నిర్మాణాత్మక(సిటీ) సమాచారాన్ని ఇమేజింగ్ పద్దతి ద్వారా సమాచారాన్ని ఒకే సారి పీఈటీ- సిటీ స్కాన్ అందిస్తుందని పేర్కొన్నారు. ఇది ముఖ్యంగా క్యాన్సర్ నిర్ధారణ, క్యాన్సర్ ఏ దశలో ఉందో గుర్తించడం, చికిత్స పురోగతిని పర్యవేక్షించడంలో పీఈటీ- సిటీ స్కాన్ అద్భుతమైన ఫలితాలను అందిస్తుందని వెల్లడించారు. పీఈటీ- సిటీ స్కాన్ పరికరం ఒక్క నెల్లూరు మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో తప్పా దక్షిణ ఆంధ్రాలో ఎక్కడా లేదని స్పష్టం చేశాని

**పీఈటీ -సిటీ ఎలా పని చేస్తుంది..?** పీఈటీ- సిటీ స్కాన్ చేయడానికి ముందు, రోగికి తక్కువ మొత్తంలో ఏడియోథార్మిక ట్రేసర్(సాధారణ ఫ్లోరోడియోక్సి గ్లూకోజ్ లేదా ఎఫ్‌డీజీ) సిరలోకి ఇంజెక్ట్ చేయబడుతుంది. క్యాన్సర్ కణాలు ఆరోగ్య కరమైన కణాల కంటే ఎక్కువ గ్లూకోజ్‌ను వినియోగిస్తాయి కాబట్టి, రేడియోథార్మిక గ్లూకోజ్, క్యాన్సర్ కణాల వద్ద ఎక్కువగా పేరుకుపోతుంది. పీఈటీ స్కాన్ ఈ ట్రేసర్ విడుదల చేసే గామా కిరణాలను గుర్తించి శరీరంలో జీవ క్రియ కార్యకలాపాలు అధికంగా ఉన్న ప్రాంతాలను 3డీ చిత్రాలుగా చూపుతుంది. అదే సమయంలో సిటీ స్కాన్ అవయవాలు, ఎముకలు, ఇతర కణజాలాల వివరణాత్మక నిర్మాణ చిత్రాలను సృష్టిస్తుంది. ఈ రెండు చిత్రాలను కలిపి క్యాన్సర్ కణతులు ఎక్కడా ఉన్నాయి, వాటి పరిమాణం, శరీరంలో ఎంత వరకు విస్తరించాయో ఖచ్చితంగా తెలుసుకోవచ్చని డాక్టర్ జీపాళెం సాయి మౌళిక వెల్లడించారు.

**పీఈటీ- సిటీ స్కాన్ వల్ల ఉపయోగాలు ఏంటీ..?** శరీరంలోని క్యాన్సర్ కణతులను గుర్తించి అవి శరీరంలోని ఇతర భాగాలకు ఎంత వరకు వ్యాపించాయో అంచాన వేసి సరైన చికిత్సా ప్రణాళికను రూపొందిస్తుందని చెప్పారు. అలాగే పీఈటీ- సిటీ స్కాన్ ద్వారా క్యాన్సర్ చికిత్స(కీమోథెరపి, రేడియేషన్ థెరపి) ఎంత వరకు పని చేస్తుంది. శరీరంలో క్యాన్సర్ కణతులు తగ్గుతున్నాయో లేదా అనేది కూడా తెలుసుకోవచ్చని చెప్పారు. చికిత్స తర్వాత క్యాన్సర్ మళ్లీ వచ్చిందా లేదా అనేది కూడా పీఈటీ - సిటీ స్కాన్ ద్వారా నిర్ధారించవచ్చుని పేర్కొన్నారు. క్యాన్సర్ కణతులు ఎక్కడా ఉన్నాయనేది ఖచ్చితంగా పీఈటీ- సిటీ స్కాన్ నిర్ధారించవచ్చునని, తద్వారా ఆరోగ్యకరమైన కణజాలాలకు నష్టం జరగకుండా కేవలం క్యాన్సర్ సోకిన కణజాలాలకే రేడియేషన్ థెరపీని చేసేందుకు ఈ స్కాన్ ఉపయోగపడుతుందని డాక్టర్ జీపాళెం సాయి మౌళిక వివరించారు. పీఈటీ- స్కాన్ చేయించుకోవాలనుకునే వారు స్కాన్‌కు 6 గంటల ముందు నుండి మంచినీరు తప్పా ఆహారంగా ఇంకేమీ తీసుకోకూడదని డాక్టర్ సాయి మౌళిక తెలియజేశారు. మధుమేహం ఉన్న వారు వైద్యుల సూచనలు పాటించాలని, స్కాన్‌కు 24 గంటల ముందు ఎలాంటి వ్యాయామాలు చేయకూడదన్నారు. స్కాన్‌కు ముందు న్యూక్లియర్ మెడిసిన్ వైద్యులు రోగికి రేడియోథార్మిక ట్రేసర్ ను ఇంజెక్ట్ చేస్తారని, తద్వారా అది శరీరంలోకి పూర్తిగా వ్యాపించడానికి రోగి సుమారు 30 నుండి 60 నిమిషాలు విశ్రాంతి తీసుకోవాలని చెప్పారు. విశ్రాంతి తర్వాత రోగి స్కానింగ్ టేబుల్‌పై పడుకుంటే స్కానింగ్ పక్రియ జరుగుతుందన్నారు. పీఈటీ- సిటీ స్కాన్ క్యాన్సర్ చికిత్సలో శక్తివంతమైన సాధనమని, ఇది వైద్యులకు మరింత ఖచ్చితమైన సమాచారాన్ని అందించి, రోగులకు మెరుగైన ఫలితాలను ఇచ్చేందుకు సహాయపబుతుందన్నారు. నెల్లూరులోని మెడికవర్ క్యాన్సర్ ఇనిస్టిట్యూట్‌లో అన్ని రకాల క్యాన్సర్లకు అధునాతనమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని, మెడికవర్‌లో క్యాన్సర్‌కు చికిత్స తీసుకున్న వందల మంది నేడు సంపూర్ణమైన ఆరోగ్యకరమైన జీవితాన్ని గడుపుతున్నారని, మెడికవర్ సేవలను రోగులు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ జీపాళెం సాయి మౌళిక పిలుపునిచ్చారు.

# గదులేమో మూడు.. విద్యార్థులేరి

### బడి తెరిచి రెండు వారాలు కావస్తున్నా- నిరీక్షిస్తున్న ఉపాధ్యాయురాలు








**కోవూరు, జూన్27 ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు పలు ప్రాంతాల్లో వెలవెలబోయే పరిస్థితి ఏర్పడింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జూన్ నెలలోనే తల్లికి వందనం పథకాన్ని ఒక ఇంట్లో ఎంతమంది ఉంటే అంతమందికి వేసేలా ప్రత్యేక చర్యలు కూడా తీసుకున్నారు.ముఖ్యంగా దీంతోపాటు ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావాల్సిన యూనిఫామ్, పుస్తకాలు, బ్యాగ్, సన్నబియ్యంతో మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్నారు. దీనికి తోడు గతంలో నాడు-నేడు పథకం కింద విద్యా ర్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు కల్పిస్తున్నా ప్రస్తుతం పలు పాఠశాలల్లో విద్యార్థుల రాక కొరకు ఉపాధ్యాయులు ఎదురుచూడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఈ పరిస్థితి ఎక్కడో మారుమూల ప్రాంతంలో కాదు.. కోవూరు నియోజకవర్గంకు మండల కేంద్రమైన కోవూరులోని చావిడి వీధిలో నెలకొంది. ఈ ప్రాంతంలో ఫౌండేషన్ ప్లస్ స్కూల్ కింద 1,2 తరగతులను ఏర్పాటు చేశారు. గతంలో ప్రాథమికోన్నత పాఠశాలగా ఉన్న ఈ పాఠశాలను ప్రస్తుతం ప్రభుత్వం 1,2 తరగతులకే పరిమితం చేయడంతో ఒక్క విద్యార్థి కూడా బడి తెరిచి రెండు వారాలు కావస్తున్నా ఈ పాఠశాలలో చేరిన దాఖలాలు లేవు. ఒక వైపు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నా విద్యార్థులు రావడం లేదంటే.. ఉపాధ్యాయులు సక్రమంగా చదువు చెప్పడంలేదా.. ప్రైవేట్ పాఠశాలల్లో తమ పిల్లలను చదివించడానికి మొగునగ చూపుతున్నారా అనేది ప్రశ్నార్థకంగా మిగిలింది. గత ప్రభుత్వం ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా ఒకరికే అమ్మఒడి ఇవ్వడం.. ప్రస్తుతం ఈ కూటమి ప్రభుత్వంలో ఇంట్లో ఎంతమంది ఉంటే అందరికీ తల్లికి వందనం నిధులు జమ చేయడంతో ఎక్కువమంది తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై మొగ్గు చూపే పరిస్థితి ఏర్పడింది. చావిడి వీధిలోని ప్రభుత్వ పాఠశాలలో ఒకే ఒక ఉపాధ్యాయురాలు ఉండగా.. గత రెండు వారాలుగా విద్యార్థుల కోసం తిరుగుతున్నా ఒక్కరు కూడా ఈ పాఠశాల వైపు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవు.

**- విద్యాశాఖ దృష్టి సారించాలి** ప్రస్తుతం ప్రభుత్వం విద్యాశాఖలో సమూల మార్పులు చేసిన పరిస్థితుల దృష్ట్యా సంబంధిత విద్యాశాఖ ప్రభుత్వ పాఠశాలలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది. కేవలం తల్లికి వందనం కారణంగానే అధిక శాతం మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలపై మొగ్గు చూపుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మండల విద్యాశాఖ తల్లిదండ్రులతో అవగాహన సదస్సు ఏర్పాటుచేసి విద్యార్థులను చేర్పించకపోతే రానున్న రోజుల్లో అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ పాఠశాలలు మూసివేతకు రంగం సిద్ధం చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఒక పాఠశాలలో విద్యార్థులు ఎక్కువగా ఉంటే అందులో ఉపాధ్యాయులు తక్కువగా ఉన్నా రు. విద్యార్థులు తక్కువగా ఉన్న చోట ఉపాధ్యా యులు ఎక్కువగా ఉన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన పాఠశాలల్లో ఉపాధ్యాయులను సర్దుబాటు చేసేలా చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. చావిడి వీధి పాఠశాలలో రెండు వారాలుగా ఒక్క విద్యార్థి కూడా పాఠశాలలో చేరని విషయమై ఎంఈవో-2 వై. చెంచులక్ష్మమ్మను ప్రభాతవార్త **వివరణ కోరగా..** ఇప్పటికే అనేక సార్లు చావిడి వీధి ప్రాంతంలో ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులు కలిసి చేర్పించాలని అనేక మార్లు చెప్పినా వారు మాత్రం ఆశించిన మేర వింటున్న దాఖలాలు లేవన్నారు. ఈ విషయాన్ని జిల్లా విద్యాశాఖ దృష్టికి కూడా తీసుకెళ్లడం జరిగిందన్నారు.

## చిన్న అన్నలూరు చెరువుల్లో తుమ్మలు నరికి వేత : సర్పంచి ఆరోపణ



**కలిగిరి, జూన్ 27, ప్రభాతవార్త;** కలిగిరి మండలం చిన్న అన్నలూరు చెరువులో విలువైన తుమ్మ చెట్లను అక్రమంగా నరికి సొమ్ము చేసుకుంటున్నారని చిన్న అన్నలూరు సర్పంచి రాగి కుమారి తెలిపారు.గత రెండు రోజులుగా యంత్రాల సహాయంతో భారీ స్థాయిలో వేలాదిరూపాయల విలువ కలిగిన తుమ్మ చెట్లను ఎవ్వరి అనుమతి తీసుకోకుండా నరికించి వాహనాలల్లో తరలించి సొమ్ములు గడిస్తున్నారన్నారు. పంచాయితీ సర్పంచిగా తాను వెళ్లి అడిగినా సమాదానం చెప్పడంలేదని ఇప్పటికే చెరువులోని విలువైన చెట్లను నరికి సొమ్ముచేసుకుంటున్నారన్నారు. గతంలో కూడా ఇలాగే చెట్లను నరుకుతూ ఉంటే ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. అప్పుడు అధికారులు ఆపినా మరలా ఇప్పడు చెట్లను నరుకుతున్నారన్నారు. సంబందిత అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదన్నారు. పంచాయితీకి ఆదాయ వనరులు వచ్చే ఇలాంటి చెట్లను కొట్టుకొని చొమ్ముచేసుకోవడం అధికారులుకూడా పట్టించుకోకపోవడం ఏమిటని సర్పంచి ఆరోపిస్తున్నారు. ఇదేవిషయమై ఇరిగేషన్‌ఎఇ శ్రీనాద్‌ను 'ప్రభాతవార్త' వివరణ కోరగా చిన్న అన్నలూరు చెరువులో తుమ్మలు కొదుతున్న విషయం గ్రామ సర్పంచి ద్వారా తెలిసిందన్నారు. వెటనే గ్రామస్తులతో మాట్లాడడం జరిగిందన్నారు. అదేవిదంగా పోలీసులకు ఫిర్యాదు చేసి కొట్టిన తుమ్మ కట్టెను తీసుకెళ్లకుండా చూడాలని చెప్పినట్లు ఎఇ తెలిపారు.

## దశాబ్దాల కల నెరవేరింది రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి



**నెల్లూరు రూరల్, జూన్ 27, ప్రభాతవార్త** నెల్లూరు రూరల్‌కు ఎంతచేసినా తక్కువే. ప్రతినిత్యం ప్రజల్లోనే ఉంటాం. ఎన్నికలవరకే రాజకీయాలు. ఎన్నికల అనంతరం రాజకీయ జెండా, అజెండాలకు అతీతంగా ప్రజా సమస్యలు పరిష్కరిస్తాం. కొమ్మరపూడి లిఫ్ట్ ఇరిగేషన్ దశాబ్దాల కల. ఆ దశాబ్దాల కల నేడు తెలుగుదేశం పార్టీ కూటమి ప్రభుత్వంలో నెరవేరబోతోంది. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 80 లక్షల రూపాయల వ్యయంతో కొమ్మరపూడి గ్రామ ప్రధాన రహదారికి నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. 45 రోజుల్లో కొమ్మరపూడి మెయిన్ రోడ్డు పూర్తి చేసి, కొమ్మరపూడి గ్రామ ప్రజలకు అంకితం చేస్తాం. వచ్చే ఏడాది మార్చి కల్లా కొమ్మరపూడి గ్రామ ప్రజల దశాబ్దాల కల అయిన లిఫ్ట్ ఇరిగేషన్‌ను పూర్తిచేసి, కొమ్మరపూడి గ్రామ ప్రజలకు అందిస్తాం. ఆగష్టు కల్లా నెల్లూరు రూరల్‌లో ప్రతి గ్రామానికి నాణ్యమైన 3 ఫేస్ 24 గంటలూ అందిస్తామని తెలిపారు. కందమూరు, ఉప్పుటూరు రోడ్డును అతి త్వరలో శంకుస్థాపన చేస్తామన్నారు. శంకుస్థాపన చేసిన 90 రోజుల్లో కందమూరు, ఉప్పుటూరు రోడ్డును ప్రజలకు అందిస్తామన్నారు. నెల్లూరు రూరల్ అభివృద్ధికి సహకారం అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జెడ్పీ లో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటు



**నెల్లూరు కలెక్టరేట్,జూన్27,ప్రభాతవార్త** శుక్రవారం నాడు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఉప యోగార్ధము సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ఏర్పా టు చేసి ప్రారంభించిన జిల్లా ప్రజా పరిషత్ ఛైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, జెడ్పీ సీఈఓ మోహనరావు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భముగా జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షులు ఆనం అరుణమ్మ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయములకు ఆదర్శంగా నిలపాలనే ఉద్దేశ్యంతో ఈ రోజు జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ఉపయోగార్ధం 30 రేజూ సామర్ధం వున్న సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటు ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ సోలార్ విద్యుత్ ప్లాంటు ఏర్పాటు చేసుకోనుటకు పిఎంసూర్యఘర్.జీవోవి.ఇన్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. జిల్లాలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంటులను ప్రజలు వారి వారి ఇళ్ళ మిద్దెల పై, ప్రభుత్వ కార్యాలయముల మిద్దెలపై ఏర్పాటు చేసి రాష్ట్రంలోనే, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాను సోలార్ విద్యుత్ ఉత్పత్తిలో ఒకటవ స్థానములో ఆదర్శవంతమైన జిల్లాగా నిలపాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జె. మోహన్ రావు పరిపాలనాధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లాకు 2 వేల పెరటి కోళ్ల యూనిట్లు

### - డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 27, ప్రభాతవార్త** జీవనోపాదుల కల్పనలో భాగంగా జిల్లాలోని స్వయం సహాయక సంఘాల సభ్యులకు మంజూరైనట్టు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ (డిఆర్డిఏ) ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజకుమారి తెలిపారు. శుక్రవారం డిఆర్డిఏ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ జీవనోపాదుల కల్పనలో భాగంగా స్వయం సహాయక సంఘాలలోని సభ్యులను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు జిల్లాకు 2 వేల పెరటి కోళ్ల పెంపకం యూనిట్లు మంజూరయ్యాయన్నారు. ఒక్కో యూనిట్‌కు 5000రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్న ఆమె ఇందులో భాగంగా 10 పెరటి కోళ్లు, 25 కిలోల ఫీడ్, మెడికల్ కిట్లు.. ఫెన్సింగ్ ఏర్పాటుకు అవసరమైన పరికరాలు అందచేయడంజరుగుతుందన్నారు. స్వయంసహాయక సంఘాలలోని సభ్యులు ఈ పెరటి కోళ్లు పెంచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలన్నారు. వివరాలకు మండలాలలోని ఏటీఎంలను సీసీలను సంప్రదిం చాలన్నారు.

## శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు





**కావలి రూరల్, జూన్ 27 ప్రభాతవార్త** కావలి, రైల్వేస్టేషన్ పక్కన ఉన్న భవానిపురంలో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థానం నందు వేంచేసి ఉన్న అమ్మలగన్నఅమ్మ శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారికి ఆషాఢమాసం మొదటి శుక్రవారాన్ని పురస్కరించుకుని శుక్రవారం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, ప్రత్యేకపూజలు నిర్వహించారు. ముత్తయిదువులచేత సారెను సమర్పించడం జరిగింది. అమ్మవారిని భక్తులు, ముత్తయిదువులు దర్శించుకుని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది. అనంతరం ఆలయ కమిటి సభ్యులు పల్లపు మోహన్, ఆలయ అర్చకులు పాగొండ మోహన్‌స్వామిలు మాట్లాడారు. అమ్మవారికి లలితసహస్రనామ పారాయణ పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి, నైవేద్యాలు సమర్పించి, అమ్మవారికి సారెను సమర్పించడం జరిగిందని తెలిపారు. 2వ శుక్రవారమైన జులై 4వ తేది అమ్మవారికి శాఖాంబరి అలంకారము భక్తులచేత నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు గుంజి అహ్మద్, తస్నీరు ప్రభాకర్, పల్లపు కళ్యాణ్, పల్లపు వెంకటేశ్వర్లు, పల్లపు శ్రావణ్, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## నాన్న కల నెరవేరబోతోంది

### - మంత్రి కుమార్తె పొంగూరు శరణి




**నెల్లూరు, జూన్ 27, ప్రభాతవార్త-వైద్యం** పేద పిల్లలకు డిజిటల్ విద్య అంహించాలన్న తన తండ్రి కల బునెరవేరబోతోందని మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు శరణి పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ఊహలకు అందని విధంగా సిద్దమైన వీఆర్ హైస్కూల్‌ను జులై 6వ తేదీన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ అధికారుల పర్యవేక్షణలో ఎన్సీసీ ఆధ్వర్యంలో ఆధునీకరణ పనులు పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్దమైన వీఆర్సీని మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు శరణి శుక్రవారం పరిశీలించారు. నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్‌గా నిత్యం బిజీ బిజీగా ఉండే శరణి తండ్రి నారాయణ అప్పచెప్పిన బాధ్యతలను తూచా తప్పక పాటిస్తున్నారు. తన విద్యాసంస్థల పనులు పక్కన పెట్టి తరచూ వీఆర్సీ పనులు పర్యవేక్షిస్తూ సూచనలిస్తూ హైస్కూల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దారు. 100 శాతం పనులు పూర్తి కావటంతో స్కూల్ ప్రారంభోత్సవ ఏర్పాట్లపై ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులతో చర్చించారు. డిజిటల్ విద్యాబోధనపై పలు సూచనలు ఇచ్చారు. అనంతరం శరణి మాట్లాడుతూ నాన్న గాకి సంకల్పానికి అనుగుణంగా వీఆర్సీ రూపుదిద్దుకొందన్నారు. వీఆర్సీలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించబోతున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తరగతి గదులు, క్రీడా మైదానం సిద్దం చేశామని తెలిపారు. పేద పిల్లల కోసం మొట్టమొదటి సారి డిజిటల్ విద్యను ప్రభుత్వం అందుబాటులోకి తెస్తుందన్నారు. ఈనెల 30వ తేదీ నుంచి తరగతులు మొదలవుతాయని, జులై 6వ తేదీన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ వీఆర్సీని ప్రారంభిస్తారని వెల్లడించారు. నాన్న గారి కల నెరవేబోతుందని పేద పిల్లల కోసం చేపట్టిన మహా యజ్ఞంలో భాగస్వామి కావటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. తన వంతుగా సీఎం చంద్రబాబునాయుడు మానస పుత్రిక పీ4 కార్యక్రమం ద్వారా 20 మంది విద్యార్థుల కుటుంబాలను దత్తతు తీసుకుని ఆ పిల్లల చదువులకయ్యే ఖర్చు మొత్తం భరిస్తానని పేర్కొన్నారు. నారాయణ విద్యాసంస్థల నుంచి నాలుగు జతల యూనిఫామ్‌తో పాటు హైస్కూల్ పిల్లలు కోరితే సైకిళ్ళు కూడా ఉచితంగా అందజేస్తామన్నారు. పేద పిల్లలకు తమ అండ ఎల్లప్పుడూ ఉంటుందని స్పష్టం చేశారు.

## నూతనంగా 3,680 వితంతు పించన్లు మంజూరు

### - డిఆర్డిఏ పిడి నాగరాజు కుమారి



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 27, ప్రభాతవార్త** ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్‌లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం వారు గతములో నవంబరు 1, 2024 నుండి పింఛను తీసుకుంటూ మరణించిన కుటుంబ యజమాని స్థానములో భార్యకు వితంతు పింఛను (ఫౌజ్ పించన్) మంజూరు చేయుటకు వీలు కల్పించియున్నారు, అయితే నూతనముగా మన రాష్ట్ర ప్రభుత్వము వారు క్షేత్ర పరిశీలనలో పరిశిలించి తేదీ: 01.12.2023నుండి 31.10.2024 వరకు ప్రభుత్వం నుండి ఫింఛను తీసుకుంటూ మరణించిన కుటుంబ యజమాని స్థానములో వారి భార్యలకు వితంతు పింఛను (ఫౌజ్ పించన్) మంజూరు చేయడానికి అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారి చేసారు.ఇందుక సంభందదించి నూతనంగా మంజూరు అయిన 3,680, వితంతు పించన్లు 01/07/2025 నాడు పంపిణీ చేయవలసినదిగా ప్రభుత్వం వారు అదేశించడమైనది. పింఛను మంజూరు అయిన ప్రతి లబ్దిదారుడికి సకాలంలో అందించేందుకు సంబంధిత అధికారులకు ఇప్పటికే జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేయడమైనది.

## 9 వవార్డు సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి



**బుచ్చి జూన్ 27 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం 9 వవార్డు సమస్యలను సీనియర్‌నాయకులు వింజం రామానాయుడు నేతృత్వంలో నూతనంగా ఏర్పాటు చేసినటువంటి 9 వార్డు టిడిపి కమీటి సభ్యులు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లారు. 9 వవార్డులో డ్రైన్లు అద్వాన్నంగా ఉన్నాయని, రోడ్లు దారుణంగా ఉన్నాయని ఎమ్మెల్యే దృష్టికి తీసుకోని వెళ్లారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఆమె 9 వవార్డు సమస్యలు పరిష్కరిస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా రామానాయుడు, టౌన్ అధ్యక్షులు గుత్తా శ్రీనివాసులు ఆమెకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో 9 వవార్డు నాయకులు జొన్నవాడ సతీష్,గులాం రసూల్, శ్రీనివాసులు, తదితర నాయకులున్నారు.

## రోడ్డు ప్రమాదంపై ఎట్టకేలకు కేసు నమోదు



**చేజర్ల జూన్ 27 ప్రభాతవార్త** రోడ్డు ప్రమాదంలో వృద్దుడు గాయ పడిన సంఘటనకు సంబందించి ఎట్టకేలకు చేజర్ల పోలీసులు శుక్రవారం కేసు నమోదు చేశారు. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 22 వ తేదిన మోటార్‌బైకుపై వెళుతున్న ఇద్దరు యువకులు త్రాగిన మత్తులో వాహనాన్ని వేగంగా నడిపి కలువాయి మండలం దాచూరు గ్రామానికి చెందిన బోర్రెడ్డి రమణారెడ్డి (55) అనే వృద్దుడ్ని చేజర్ల మండలం కొలపనాయుడు పల్లి గ్రామ సమీపంలో నడిరోడ్డుపై ఢీకొటి తీవ్రంగా గాయ పరచి పరారయ్యారు.నెల్లూరు రూరల్ మండలం కనపర్తిపాడు సుందరయ్య కాలనీకి చెందిన సాయి,సిద్దూ అనేయువకులు బైకుతో ఢీకొట్టి వాహనాన్ని అక్కడే వదిలి సమీపంలోని తోటలలోకి పరుగులు తీశారు. కొలపనాయుడు పల్లి గ్రామస్తులు గాయపడ్డ రమణారెడ్డిని 108 వాహనంలో నెల్లూరుకి తరలించారు. నెల్లూరు నుండి మెరుగైన వైద్యం కోసం చెన్నైలోని వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతున్నాడు.కొలపనాయుడు పల్లి గ్రామస్తులు ఎస్ఐకి సమాచారం అందించగా తాము సంఘటనా స్దలానికి చేరుకోలేమని మోటార్‌బైకుని, యువకుల దగ్గర వున్న మొబైల్ పోన్లను స్వాధీనం చేయమని కోరినట్లు సమాచారం.దీంతో కొలపనాయుడు పల్లి గ్రామస్తులు యువకుల రెండు పోన్లను, మోటార్‌బైకును స్వాధీనం చేసినట్లు తెలిసింది . ప్రమాదానికి కారణమైన , తాగిన మత్తులో ఉన్న ఆ ఇద్దరు యువకులను కనీసం పోలీస్‌స్టేషన్‌కు కూడా రప్పించక పోవడం,వారిపై ఎలాంటి కేసు నమోదు చేయకపోవడంతో పలు ఆరోపణలు వ్యక్తమైయ్యాయి. ఈమేరకు శుక్రవారం ఎస్ఐ పనితీరు పై సోషల్ మీడియాలో వార్తలు వైరల్ అయ్యాయి.దీంతో హుటాహుటీన నిందితులపై కేసు నమోదు చేశారు.

## లీజు ముగిసిన మైన్‌లు అధికారులు పరిశీలన



సైదాపురం,జూన్ 27,ప్రభాతవార్త మండలంలో మైనింగ్ లీజు గడువు ముగిసిన జయలక్ష్మీ,కనకదుర్గ, శ్రీనివాసపద్మావతి, కేఎస్ఆర్ వరసిద్ధి వినాయక మైన్‌లను రెవెన్యూ, మైనింగ్, పొల్యూషన్ బోర్డు అది. కారులు సంయుక్తంగా శుక్రవారం పరిశీలించి సర్వే నిర్వహించారు. లీజు గడువు ముగిసిన ఈ మైన్‌లో ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ జరుగుతుందని, గ్రీన్ ట్రిబునల్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు ట్రిబునల్ ఆదేశాలతో సంయుక్తంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు ఆర్డీఓ నాగసంతోషి అనూష, తహశీల్దార్ ఎం.సుభద్ర, ఆర్ఐ కే.ప్రదీప్‌కుమార్, మైనింగ్, పొల్యూషన్ బోర్డు అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్లోని వాహనాలు వేలం



**నెల్లూరు కలెక్టరేట్, జూన్ 27, ప్రభాతవార్త** నెల్లూరు నగరంలోని నూతన జిల్లా పరిషత్ కార్యాలయం, కలెక్టరేట్‌లో వాడుకలోలేని మారుతి సుజుకి, స్కా ర్పియో, ఇన్నోవా వాహనాలను యదా స్థితిలో వేలం వేయనున్నట్లు జిల్లా రెవెన్యూ అధికారి ఉదయ భా స్కర్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. వచ్చేనెల 3వ తేదీ ఉదయం 10.30 గంటలకు నెల్లూరు నూతన జిల్లా పరిషత్ కార్యాలయంలో వేలం పాట జరుగుతుందనిఆయన తెలిపారు.ఈ వేలం పాటలో పాల్గొనువారు ధరావత్తు సొమ్ము రూ.10వేలు నగదు ను చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిర్ధారించిన ధరలకు వాహానాలను వేలం వేస్తామని ఆయన చెప్పారు.వేలం పాటలో వాహనములను దక్కించుకొన్న వారు అదే రోజు పూర్తి నగదు మొ త్తముతో పాటు 18శాతం జిఎస్ టితో కలిపి చెల్లించి వాహనం స్వాదీనం చేసుకోవాలని,మిగిలిన వారికి ధరావత్తు సొమ్ము తిరిగి చెల్లిస్తామని ఆయన పేర్కొన్నారు.పూర్తివివరాలకు కలెక్ట రేట్లోని ప్రోటోకాల్ సెక్షన్ నందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## తొలిగిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ బోర్డు

### వార్తకు స్పందన




**కోవూరు, జూన్ 27 ప్రభాతవార్త** : కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం మారి సంవత్సరం కాలం కావస్తున్నా నేటికీ డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఈ మేరకు సామాజిక ఆరోగ్య కేంద్రంలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీబోర్డు అనే శీర్షికన ప్రచురితమైనకథ నానికి సామాజిక ఆరోగ్య కేంద్రం అధికారులు స్పందిం చారు. ఈ మేరకు యుద్దప్రాతిపదికన ఆ బోర్డు తీసేసి ఎన్టీఆర్ వైద్య సేవ బోర్డులను ఏర్పాటు చేశారు.